



షణ్ముఖ

SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు

తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152






సంపుటి : 03 సంచిక : 143

ఆదివారం 31 మే 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.


## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

నాయుడుపేటలోని జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సందర్శించారు. ఈ ప్లాంట్‌లో చెత్త నుంచి విద్యుత్తును ఉత్పత్తి చేస్తున్నారు. ఈ క్రమంలోనే ప్లాంట్ ఏర్పాటు వ్యయం, నిర్వహణ గురించి పవన్ ఆరా తీశారు. విద్యుత్ ఉత్పత్తి, యూనిట్ విక్రయ ఛార్జీలను ప్లాంట్ ప్రతినిధులు ▶మిగతా 2లో

## ఈ ఏడాది కృష్ణా వరదతో వెలిగొండ నుంచి నీళ్లు ఇస్తాం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

'ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో కృష్ణా వరద జలాలతో వెలిగొండ ప్రాజెక్టు నుంచి నీళ్లు విడుదల చేసి నల్లమలసాగర్ రిజర్వాయర్ నింపుతాం. అందుకు తగ్గట్టుగా పనులు చేస్తున్నాం. ఆగస్టు నుంచి పోలవరం ఎడమ కాలువ ద్వారా ముఖ్యమంత్రి చంద్రబాబు నీళ్లు వదులుతారు. అప్పటికి ఎడమ కాలువ జాతీయ ▶మిగతా 2లో



## నిర్దేశిత కాలపరిమితితో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు పూర్తికావాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

రాష్ట్రంలో నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు వంటి ఇన్‌ఫ్రా ప్రాజెక్టుల నిర్మాణానికి కాలపరిమితి నిర్దేశించి, ఆలోపు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. నిర్మాణంలో ఉన్న జలవనరుల ప్రాజెక్టులకు సంబంధించి ప్రారంభోత్సవ తేదీలు ప్రకటించామని, పెద్దపెద్ద పరిశ్రమలను కూడా 18 నెలల్లో నెలకొల్పి ఉత్పత్తి మొదలుపెట్టాలని చెబుతున్నామని.. ఇదే తరహాలో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు పూర్తిచేయాలని పేర్కొన్నారు. శుక్రవారం సచివాలయంలో పెట్టుబడులు, మౌలిక వసతుల కల్పన, ఆర్టీసీలపై ఆయన సమీక్షించారు. మూలపేట, రామాయపట్నం, మచిలీపట్నం పోర్టు నిర్మాణాలు జువ్వలదిన్నె, నిజాంపట్నం, మచిలీపట్నం ఫిషింగ్ హార్బర్ల నిర్మాణ పురోగతిపై చర్చించారు. దగదర్తి, కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాల నిర్మాణం, వీటికి భూసేకరణ, నిధుల సమీకరణ, కేంద్రం నుంచి రావాల్సిన అనుమతులు తదితరాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ▶మిగతా 2లో



## మహానాడు వేదికగా.. మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రకటించడం చరిత్రాత్మకం


**ఇది ఒక సామాజిక విప్లవం**

**సీఎం చంద్రబాబు హయాంలో మహిళలకు ఆర్థిక గౌరవం పెరిగింది**

**విలేకరుల సమావేశంలో మంత్రి అనిత**

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ఆమోదం పొందినా లేకున్నా.. రాష్ట్రంలోని మహిళలకు చట్టసభల్లో 33% రిజర్వేషన్లు కల్పించాలని తెదేపా నిర్ణయించడం పట్ల మంత్రి వంగలపూడి అనిత హర్షం వ్యక్తం చేశారు. మహానాడు వేదికగా సీఎం చంద్రబాబు ఈ నిర్ణయాన్ని ప్రకటించడం చరిత్రాత్మకమని అన్నారు. ఇదొక సామాజిక విప్లవంగా అభివర్ణించారు. సచివాలయంలో శుక్రవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ.. '33% టికెట్లు మహిళలకు ఇస్తామని ధైర్యంగా ప్రకటించిన ఏకైక పార్టీ తెదేపా. దేశంలోని అన్ని పార్టీలూ ఇదే ▶మిగతా 2లో



# గొడ్డలి పార్టీ అంశం..

## సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోంది: చంద్రబాబు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

గొడ్డలి పార్టీ అని ప్రజల్లోకి వెళ్లే కొద్దీ సైకోలో ఫ్రస్ట్రేషన్ పెరుగుతోందని సీఎం చంద్రబాబు విమర్శించారు. సైకో కంటే గొడ్డలి పార్టీ అనే అంశాన్ని ప్రజలు బాగా గుర్తించారని చెప్పారు. ఎన్టీఆర్ భవన్‌లో ఆయన మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. "వెలుగులోకి వస్తున్న వైఎస్ కుటుంబ అరాచకాలు నాకు కూడా తెలియవు. ప్రజాస్వామ్యానికి ఇలాంటి వాళ్లు పనికిరారు. మావోయిస్టులు తుపాకులతో రాజ్యాధికారాన్ని సాధించలేరు. వీళ్లు మాత్రం గొడ్డలితో ఎలా రాజకీయాలు చేస్తారు? వివేకా హత్య కేసులో సునీత పోరాటంలో న్యాయం ఉంది. తన తండ్రిని ఎవరు చంపారో తెలుసుకునే హక్కు ఆమెకు ఉంది. ఆమె పోరాటం వల్లే ఇప్పటికీ ఆ హత్య కేసు సజీవంగా ఉంది. నేటి తరానికి కూడా వీళ్ల హత్యా రాజకీయాలు తెలుస్తున్నాయి" "నియోజకవర్గాల పునర్విభజన, మహిళా బిల్లులపై కేంద్రం పట్టు దలగా ఉంది. ఇవి దేశ రాజ కీయాల్లో పెనుమార్పులు తీసుకొస్తాయి. రెండు బిల్లులను విడదీసి చూడాల్సిన అవసరం లేదు. బిల్లులను గతంలో వ్యతిరేకించిన వారి ఆలోచనలు ఇప్పుడు మారొచ్చు. తెదేపా ప్రకటించిన 33 శాతం రిజర్వేషన్లు దేశ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. మహిళలకు మొదటినుంచి మా పార్టీ అండగా ఉంది. పునర్విభజనలో 2011 జనాభా లెక్కలైనా, తాజా జనాభా లెక్కలైనా మనకు నష్టం. ఉన్న స్థానాలను 50 శాతం పెంచితే ఎవరికీ నష్టం ఉండదు" అని ముఖ్యమంత్రి తెలిపారు.

**బక్కని నర్సింహులు వ్యాఖ్యలు సరికాదు: చంద్రబాబు :**

తెదేపా జనరల్ సెక్రటరీలు, జోనల్ ఇన్‌ఛార్జులు, ముఖ్యనేతలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సీఎం సమావేశమయ్యారు. హైబ్రిడ్ మహానాడు విజయవంతమైందన్నారు. మహానాడు సందర్భంగా తెలంగాణ తెదేపా నేత బక్కని నర్సింహులు చేసిన వ్యాఖ్యలను ముఖ్యమంత్రి తప్పుపట్టారు. తెలంగాణపై ఆయన చేసిన వ్యాఖ్యలు సరికాదన్నారు. చారిత్రక నేపథ్యం ఉన్న ప్రాంతాల గురించి మాట్లాడేటప్పుడు జాగ్రత్తగా ఉండాలని, ఏ ఒక్కరి మనోభావాలు దెబ్బతీయకూడదని సూచించారు. తెలుగు జాతి ఒక్కటేనని చెప్పారు. తెదేపా పుట్టిందే తెలంగాణ గడ్డపై అని గుర్తుచేశారు. ఆ రాష్ట్రంలో ఇప్పటికీ బలమైన క్యాడర్ ఉందన్నారు. ఎన్టీఆర్ భవన్‌లో పార్టీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. రాజ్యసభ స్థానాలకు అవకాశం కల్పించాలని పలువురు ఆశావహులు ఆయన్ను కోరారు. వర్ల రామయ్య, కంభంపాటి రామ్మోహన్‌రావు, రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి తదితరులు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.



## మార్కెట్ ధరలపై నిరంతర సమీక్ష

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో మార్కెట్ ధరల్ని ఎప్పటికప్పుడు సమీక్షించాలని.. హెచ్చుతగ్గులుంటే అందుకు అనుగుణంగా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని మంత్రులు అచ్చెన్నాయుడు, నాదెండ్ల మనోహర్, పయ్యావుల కేశవ్ ఆదేశించారు. ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఏర్పాటు చేసిన మంత్రుల కమిటీ 8వ సమావేశం సచివాలయంలో జరిగింది. బియ్యం, పప్పులు, వంటనూనెలు, టమాటా, ఉల్లికి సంబంధించి రిటైల్, హోల్‌సేల్ మార్కెట్ ధరల్ని అధికారులు వివరించారు. 'వచ్చే ఖరీఫ్‌లో ప్రాధాన్యం కలిగిన వరి రకాల్ని సాగు చేసేలా ప్రచారం కల్పించాలి. వ్యవసాయ, పౌరసరఫరాల శాఖలు సమన్వయంతో పనిచేయాలి. ముఖ్యంగా 1010, పీఆర్ 126 రకాల నుంచి 42% పైగా నూక వస్తోంది. ప్రజల వినియోగానికి పనిచేయడం లేదు. దీనిపై క్షేత్రస్థాయిలో రైతులకు అవగాహన కల్పించాలి' అని మంత్రులు అధికారులకు సూచించారు.



## ట్రంప్‌కు మెడికల్ టెస్టులు.. రిపోర్టులో ఏం వచ్చిందంటే..!

**ట్రంప్ పూర్తి ఫిట్‌గా ఉన్నారని వైద్య నివేదిక**

**శారీరకంగా, మానసికంగా ఆయన పనితీరు అద్భుతంగా ఉందని వెల్లడి**

**గత ఏడాదితో పోలిస్తే 6 కిలోల బరువు పెరిగినట్లు గుర్తింపు**

**మేధో సామర్థ్య పరీక్షలో ట్రంప్‌కు 30కి 30 మార్కులు**

**మధ్యంతర ఎన్నికల ముందు ట్రంప్ ఆరోగ్య నివేదికకు ప్రాధాన్యం**

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 30)

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆరోగ్యంపై శ్వేతసౌధం కీలకమైన నివేదికను విడుదల చేసింది. ట్రంప్ 'అద్భుతమైన ఆరోగ్యంతో' ఉన్నారని, కమాండర్ ఇన్ చీఫ్‌గా బాధ్యతలు నిర్వర్తించడానికి 'పూర్తిగా ఫిట్'గా ఉన్నారని ఆ నివేదిక స్పష్టం చేసింది. మంగళవారం వాల్టర్ రీడ్ నేషనల్ మిలిటరీ మెడికల్ సెంటర్‌లో ట్రంప్‌కు వైద్య పరీక్షలు నిర్వహించగా, ఆయన వ్యక్తిగత వైద్యుడు డాక్టర్ సీన్ బార్బబెల్లా ఈ నివేదికను నిన్న విడుదల చేశారు. పరీక్షల అనంతరం ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ట్రూత్ సోషల్'లో స్పందిస్తూ, ▶మిగతా 2లో

## పోలవరం అడవుల్లో పులి సంచారం.. అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు



**పులి దాడిలో 9 దూడలు మృతి చెందడంపై అధికారుల అప్రమత్తం**

**పులిని బంధించాలని అటవీ శాఖకు డిప్యూటీ సీఎం ఆదేశం** ▶2లో



## విశాఖకు రూ. 1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి: శ్రీభరత్

**అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి ప్రాజెక్టులు మంజూరయ్యాయన్న శ్రీభరత్**

**మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా వ్యవస్థను బలోపేతం చేస్తామని వెల్లడి**

**గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయని విమర్శ** ▶2లో



## అమరావతిలో నిఫ్ట్‌ను ఏర్పాటుచేయండి

**ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్‌కు ప్రోత్సాహం కల్పించాలి**

**కేంద్ర జౌళిశాఖ మంత్రికి సీఎం చంద్రబాబు ప్రతిపాదనలు**

**సానుకూలంగా స్పందించిన గిరిరాజ్ సింగ్** ▶2లో

## అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు

**114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించామన్న మంత్రి నారాయణ**

**వీటిలో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయని వెల్లడి**

**తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎలాంటి ప్రతిపాదనలు రాలేదన్న మంత్రి**



(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి భూ కేటాయింపులు, నిర్మాణ పనుల పురోగతిపై మున్సిపల్ పరిపాలన శాఖ మంత్రి పి. నారాయణ కీలక వివరాలను వెల్లడించారు. రాజధానిలో భూ కేటాయింపులపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ▶మిగతా 2లో

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

**అమెరికా రక్షణ మంత్రి హెగ్సెత్ ప్రశంసలు**

**ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక కీలక శక్తి అని కొనియాడిన అమెరికా**

**సింగపూర్‌లోని షాంగ్రి-లా సదస్సులో యూఎస్ రక్షణ మంత్రి పీట్ హెగ్సెత్ వ్యాఖ్యలు**

**భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరిస్తోందని ప్రశంస**

**మిత్రదేశాలు రక్షణ వ్యయాన్ని పెంచాలని అమెరికా పిలుపు**



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, మే 30)

ఇండో-పసిఫిక్ ప్రాంతంలో భారత్ ఒక 'శక్తివంతమైన దేశం' అని, ప్రాంతీయ బలాల సమతుల్యతకు కీలకమైన శక్తిగా నిలుస్తోందని అమెరికా రక్షణ శాఖ మంత్రి పీట్ హెగ్సెత్ ప్రశంసించారు. సింగపూర్‌లో శనివారం జరిగిన 'షాంగ్రి-లా డైలాగ్' సదస్సులో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఆసియాలోనే అతిపెద్ద రక్షణ, భద్రతా వేదిక అయిన ఈ సదస్సులో హెగ్సెత్ మాట్లాడుతూ, భారత్ తన సైన్యాన్ని వేగంగా ఆధునికీకరించుకుంటోందని అన్నారు. "ఉన్నత స్థాయి సైనిక కార్యకలాపాలను నిర్వహించేందుకు భారత్ భారీ పారిశ్రామిక, లాజిస్టిక్స్ సామర్థ్యాలను నిర్మించుకుంటోంది. దక్షిణాసియాలో, ప్రాంతీయ సమతుల్యతను కాపాడటంలో భారత్ ఒక కీలక శక్తి. శక్తివంతమైన భారత్ తన సొంత ప్రయోజనాల కోసం ▶మిగతా 2లో

## జిందాల్ 'వేస్ట్ టు ఎనర్జీ' ప్లాంట్‌ను పరిశీలించిన పవన్ కల్యాణ్

ఆయనకు వివరించారు. కాకినాడ జిందాల్ ప్లాంట్ ఇంకా ఎందుకు వినియోగంలోకి రాలేదని డిప్యూటీ సీఎం ప్రశ్నించగా.. నవంబరు లోపు అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. విద్యుత్ ప్లాంట్లలో కాలుష్యంపై, కాలుష్య నియంత్రణ చర్యలపై నివేదిక ఇవ్వాలని పవన్ కోరారు. ఏడాదికి నాలుగుసార్లు పీసీబీ నివేదిక ఇస్తోందని జిందాల్ ప్రతినిధులు తెలిపారు.

## ఈ ఏడాది కృష్ణా వరదతో వెలిగొండ నుంచి నీళ్లు ఇస్తాం

రహదారులను దాటేలా అవసరమైన పనులన్నీ పూర్తి చేయాలి' అని జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం ఈ రెండు ప్రాజెక్టులపై అధికారులతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా సమీక్షించారు. 'వెలిగొండ ప్రాజెక్టు పనుల్లో హెడ్ రెగ్యులేటర్ల రిటెయినింగ్ వాల్, వింగ్స్, రిటర్నుల పనులు పూర్తయ్యాయి. కృష్ణా నదికి వరద వచ్చేలోపు మొదటి టన్నెల్‌లో ఉన్న అవాంతరాలను తొలగించాలి. టన్నెల్ 2లో పెండింగులో ఉన్న బెంచింగ్ పనులు జూన్ 10 నాటికి పూర్తి చేయాలి' అని మంత్రి స్పష్టం చేశారు. రెండో టన్నెల్‌లో చిక్కుకున్న టీబీఎం రెండు నెలల్లో తొలగిస్తాం' అని అన్నారు. ఫీడర్ కాలువ రిటెయినింగ్ వాల్ పనులు ఐదు నెలల్లో పూర్తి చేసినట్లు మంత్రి పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు ఆగస్టులో పోలవరం ఎడమ కాలువకు నీళ్లు ఇవ్వాలనే లక్ష్యం విధించారు. పనుల్లో జాప్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు.

**పుష్కర ఎత్తిపోతల పైపులైన్ల మార్పులకు రూ.28 కోట్లు**

పోలవరం ప్రాజెక్టు ప్రధాన డ్యాం నిర్మాణంలో భాగంగా కేవస్ శ్యాడిల్ డ్యాం నిర్మించే ప్రాంతంలో పుష్కర ఎత్తిపోతల పైపులైన్లు ఉన్నాయి. శ్యాడిల్ డ్యాం నిర్మించాలంటే ఆ పైపులైన్లు తొలగించాల్సి ఉంటుంది. ఇందుకు అనుగుణంగా పనులు చేసేందుకు రూ.28.89 కోట్లతో జలవనరులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ శుక్రవారం పాలనామోద ఉత్తర్వులు ఇచ్చారు. మరోవైపు రాష్ట్రంలోని వివిధ కాలువల్లో ప్రవాహ సామర్థ్యం పెంచేందుకు, సరైన నీటి నిర్వహణ కోసం 57 చోట్ల పనులకు రూ.3.31 కోట్లు మంజూరు చేశారు.

## అమరావతిలో నిఫ్ట్‌ను ఏర్పాటుచేయండి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

గిరిరాజ్‌సింగ్‌కు జ్ఞాపిక అందిస్తున్న చంద్రబాబు. చిత్రంలో మంత్రి సవిత

రాజధాని అమరావతిలో నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీని (నిఫ్ట్) ఏర్పాటుచేయాలని కేంద్ర జౌళిశాఖ మంత్రి గిరిరాజ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు కోరారు. దీనికి రూ.280 కోట్లు విడుదల చేయాలన్నారు. నిఫ్ట్ ఏర్పాటుకు ఇప్పటికే అమరావతిలో పదెకరాలు కేటాయించామని ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రాజధానిలో చేనేత హస్తకళల మ్యూజియాన్ని ఏర్పాటుచేయాలని విన్నవించారు. రాష్ట్రంలోని ఉద్యాన పంటల ద్వారా ఉత్పత్తి అవుతున్న ఫైబర్‌కు ప్రోత్సాహం అందించాలని కోరారు. సచివాలయంలో సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి గిరిరాజ్‌సింగ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా సీఎం ఆయనకు పలు ప్రతిపాదనలు అందించారు. సానుకూలంగా స్పందించిన కేంద్రమంత్రి రాష్ట్రానికి పూర్తి సహకారం అందిస్తామని హామీనిచ్చారు.

## ఇండియా ఒక 'పవర్ ఫుల్' కంట్రీ

పనిచేయడంతో పాటు, ఈ ప్రాంతంలో బలాల సమతుల్యతను కాపాడాలనే మా ఉమ్మడి లక్ష్యాన్ని ముందుకు తీసుకెళుతోంది" అని ఆయన స్పష్టం చేశారు. అమెరికా-భారత్ మధ్య పెరుగుతున్న రక్షణ సహకారాన్ని, ముఖ్యంగా సైనిక సామర్థ్యాలను పెంచేందుకు ఉద్దేశించిన సంయుక్త కార్యక్రమాలను ఆయన కొనియాడారు. ఈ ప్రాంతంలో చైనా సైనిక విస్తరణపై ఆందోళన వ్యక్తం చేసిన హెగ్సెత్, మిత్రదేశాలు భద్రతా బాధ్యతల్లో మరింత పాలుపంచుకోవాలని, రక్షణ వ్యయాన్ని పెంచుకోవాలని పిలుపునిచ్చారు. కొన్ని దేశాలు తమ జీడీపీలో 3.5 శాతం రక్షణకు కేటాయించాలని ఆయన సూచించారు.

ఇరాన్ వంటి ఇతర అంతర్జాతీయ అంశాలపై దృష్టి సారించినప్పటికీ, ఇండో-పసిఫిక్ ప్రాంతంపై అమెరికాకు ఉన్న ప్రాధాన్యం తగ్గలేదని ఆయన స్పష్టం చేశారు. 2025లో భారత్-అమెరికా దేశాల మధ్య కుదిరిన పదేళ్ల రక్షణ ఒప్పందం పునాదిగా ఈ సహకారం మరింత బలపడుతోందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మహానాడు వేదికగా.. మహిళలకు 33% రిజర్వేషన్లు ప్రకటించడం చరిత్రాత్మకం

విధానం పాటిస్తే మహిళా బిల్లు వచ్చి తీరుతుంది. దానికి తొలి అడుగు తెదేపా వేసింది. సీఎం చంద్రబాబు, తెదేపా కూటమి మహిళా పక్షపాతి. ప్రతి ఇంటికీ ఒక పారిశ్రామికవేత్తను తయారుచేసే లక్ష్యంతో ఆయన పనిచేస్తున్నారు. మహిళల కోసం

మొదటిపేజీ తరువాయి

ప్రత్యేకంగా ఎంఎస్‌ఎంఈ పార్కులు కేటాయించారు' అన్నారు.

**గొడ్డలి పార్టీ మహిళల్ని బూటు కాలితో తన్నించింది**

గొడ్డలి పార్టీ ప్రభుత్వంలో ఐదేళ్లు రాజధాని అమరావతి కోసం రోడ్డెక్కిన మహిళలను బూటు కాలితో తన్నించిందని మంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఈరోజు ఎన్డీయే ప్రభుత్వం మహిళలను చట్టసభల్లో భాగస్వాములు చేయడానికి సిద్ధపడ్డామని చెప్పడానికి గర్వంగా ఉంది. ఎన్డీయే కూటమి మహిళలను ఓటుబ్యాంకుగా చూడటం లేదు. మహిళా శక్తికి ఒక పద్ధతి ప్రకారం వినియోగించుకుంటే 2047 నాటికి రాష్ట్రం నిర్దేశించుకున్న అభివృద్ధి లక్ష్యాలు సాధిస్తామని సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నమ్ముతున్నారు. మహానాడు లాంటి సెంటిమెంట్.. భావోద్వేగం కలిగిన సభలో మహిళా రిజర్వేషన్ల గురించి ప్రకటించినందుకు సీఎం, లోకేశ్‌కు ధన్యవాదాలు' అని పేర్కొన్నారు.

## నిర్దేశిత కాలపరిమితితో ఇన్‌ఫ్రా ప్రాజెక్టులు పూర్తికావాలి

ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. వివిధ దశల్లో ఉన్న నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, ఫిషింగ్ హార్బర్ల నిర్మాణాలను దశాబ్దాల తరబడి జాప్యం చేయడం సరైన విధానం కాదన్నారు. అనుమతులు, సాంకేతిక అంశాలు, టెండర్ల ప్రక్రియ, నిర్మాణం.. ఇలా అన్నింటికీ నిర్దేశిత సమయం పెట్టుకొని పనిచేయాలని ఆదేశించారు. అనంతరం ఆర్టీసీలో విద్యుత్ బస్సుల కొనుగోళ్లపై కూడా అధికారులతో చర్చించారు. ఆర్టీసీ ఆస్తులను సద్వినియోగం చేసుకొని, సంస్థను మరింత బలోపేతం చేయాలన్నారు. సమీక్షలో మంత్రులు బీసీ జనార్దన్‌రెడ్డి, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, సీఎస్ సాయిప్రసాద్, ఆర్అండ్‌బీ, ఐఅండ్ఐ శాఖల ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు తదితరులు పాల్గొన్నారు.

## ట్రంప్‌కు మెడికల్ టెస్టులు.. రిపోర్టులో ఏం వచ్చిందంటే..!

ప్రతి ఆరు నెలలకు జరిగే తన సాధారణ వైద్య పరీక్షలు పూర్తయ్యాయని, అన్నీ పర్ఫెక్ట్‌గా ఉన్నాయని పేర్కొన్నారు. వైద్య సేవలు అందించిన డాక్టర్లు, సిబ్బందికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఈ సమగ్ర వైద్య పరీక్షల్లో భాగంగా 22 మంది నిపుణులు సీటీ స్కాన్, క్యాన్సర్ స్క్రీనింగ్‌లతో పాటు ఇతర పలు పరీక్షలు నిర్వహించినట్లు నివేదికలో పేర్కొన్నారు.

**నివేదికలోని ముఖ్యాంశాలు**

నివేదిక ప్రకారం ట్రంప్ బరువు 108 కిలోగ్రాములుగా (238 పౌండ్లు) నమోదైంది. గత ఏడాది ఏప్రిల్‌లో నిర్వహించిన పరీక్షలతో పోలిస్తే ఇది 6 కిలోలు ఎక్కువ. ఆయన బాడీ మాస్ ఇండెక్స్ (బీఎంఐ) 29.7గా ఉంది. వైద్యుల ప్రకారం బీఎంఐ 30 దాటితే ఊబకాయంగా పరిగణిస్తారు. ఈ నేపథ్యంలో ఆయన ఆహారం, శారీరక శ్రమ, బరువు తగ్గడంపై వైద్యులు కొన్ని సూచనలు చేశారు.

అదే సమయంలో ఆయన మేధో, శారీరక పనితీరు అద్భుతంగా ఉందని నివేదిక స్పష్టం చేసింది. మేధోపరమైన సామర్థ్యాన్ని అంచనా వేసే మాంట్రియల్ కాగ్నిటివ్ అసెస్‌మెంట్‌లో ట్రంప్ 30కి 30 మార్కులు సాధించారు. 2018, 2025లో నిర్వహించిన పరీక్షల్లోనూ ఆయన ఇదే స్కోరు సాధించడం గమనార్హం. మందుల వాడకం వల్ల ఆయన కొలెస్ట్రాల్ స్థాయిలు గణనీయంగా మెరుగుపడ్డాయి. 2018లో 223గా ఉన్న టోటల్ కొలెస్ట్రాల్, ఇప్పుడు 143కి తగ్గింది. ఆయన చేతులపై ఉన్న గాయాలను తరచుగా కరచాలనం చేయడం వల్ల కలిగే సాధారణ సమస్యగా వైద్యులు పేర్కొన్నారు. కాళ్లలో స్వల్ప వాపు ఉన్నప్పటికీ, గతేడాది కంటే పరిస్థితి మెరుగ్గా ఉందని తెలిపారు.

**నివేదికకు రాజకీయ ప్రాధాన్యం**

వచ్చే నెలలో 80వ పడిలోకి అడుగుపెట్టనున్న ట్రంప్, అమెరికా అధ్యక్షుడిగా ఎన్నికైన అత్యంత పెద్ద వయస్కుడిగా రికార్డు సృష్టించారు. ఈ క్రమంలో త్వరలో జరగనున్న మధ్యంతర ఎన్నికలకు ముందు ఆయన ఆరోగ్యం, ఫిట్‌నెస్‌ను చాటిచెప్పే ప్రయత్నంలో భాగంగా ఈ నివేదికకు రాజకీయ ప్రాధాన్యం ఏర్పడింది. ఆయనకు ముందు అధ్యక్షుడిగా ఉన్న డెమొక్రాట్ నేత జో బైడెన్, వయసుపై ఆందోళనల నేపథ్యంలో 2024 అధ్యక్ష ఎన్నికల రేసు నుంచి తప్పుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ట్రంప్ తన శారీరక, మానసిక సామర్థ్యంపై ఎలాంటి సందేహాలకు తావులేదని చాటిచెప్పేందుకు ఈ నివేదిక దోహదపడుతుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## పోలవరం అడవుల్లో పులి సంచారం.. అధికారులకు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కీలక ఆదేశాలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

పోలవరం జిల్లా సరిహద్దు అటవీ ప్రాంతాల్లో పెద్ద పులి సంచారం కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉన్నతాధికారులను అప్రమత్తం చేశారు. ప్రజలు, పశువుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, పులి కదలికలపై నిరంతరం నిఘా ఉంచాలని కీలక ఆదేశాలు జారీ చేశారు.

ఇటీవల పోలవరం జిల్లాలోని చికిలింత పంచాయతీలో పులి దాడి చేసి 9 దూడలను చంపిన ఘటనపై పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ పులి తిమ్మాపురం రిజర్వ్ ఫారెస్ట్‌లో సంచరిస్తున్నట్లు అటవీ శాఖ అధికారులు గుర్తించారు. దీనిపై సమీక్ష నిర్వహించిన ఆయన, పులి వల్ల మనుషులకు, పశువులకు ఎలాంటి హాని జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

పులి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు డ్రోన్లు, ట్రాప్ కెమెరాల వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించాలని పవన్ సూచించారు. 24 గంటల పాటు నిఘా కోసం ప్రత్యేక 'హనుమాన్' బృందాలను రంగంలోకి దించాలని, అవసరమైతే వాటి సంఖ్యను పెంచాలని అన్నారు. పులిని సురక్షితంగా బంధించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ (పీసీసీఎఫ్) స్థాయి అధికారి ఈ ఆపరేషన్‌ను స్వయంగా పర్యవేక్షించాలని స్పష్టం చేశారు.

అదే సమయంలో, పశువులను కోల్పోయిన రైతులకు తక్షణమే మధ్యంతర పరిహారం అందించినట్లు, పూర్తి నష్టపరిహారాన్ని త్వరలో చెల్లిస్తామని అధికారులు పవన్‌కు వివరించారు. అటవీ సమీప గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండేలా అవగాహన కల్పించాలని కూడా ఆయన ఆదేశించారు.

## విశాఖకు రూ. 1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరయ్యాయి: శ్రీభరత్

(షణ్ముఖ వెలుగు, అమరావతి,మే 30)

కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించేందుకు 'దిశ' సమావేశం ఒక అద్భుతమైన వేదికగా నిలుస్తోందని విశాఖపట్నం ఎంపీ శ్రీభరత్ అన్నారు. విశాఖలో నిర్వహించిన దిశ సమావేశంలో 33 విభాగాలకు చెందిన అధికారులతో కలిసి పలు అభివృద్ధి అంశాలపై విస్తృతంగా చర్చించినట్లు ఆయన వెల్లడించారు. అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందుతున్న విశాఖను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అర్బన్ ఛాలెంజ్ ఫండ్ కింద నగరానికి రూ.1,500 కోట్ల విలువైన ప్రాజెక్టులు మంజూరైనట్లు శ్రీభరత్ ప్రకటించారు. ఇందులో భాగంగా మధురవాడ జోన్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, తాగునీటి సరఫరా, నగర నీటి పంపిణీ వ్యవస్థ బలోపేతం వంటి కీలక పనులను చేపట్టబోతున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విశాఖలో అభివృద్ధి పనులు పూర్తిగా మందగించాయని శ్రీభరత్ విమర్శించారు. అనేక కీలక ప్రాజెక్టులను పక్కనపెట్టడం వల్ల వాటి నిర్మాణ వ్యయం ప్రస్తుతం భారీగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. నాటి నిర్లక్ష్యం కారణంగా నిలిచిపోయిన పనులను ఇప్పుడు కూటమి ప్రభుత్వం కొత్త పథకాల ద్వారా తిరిగి ముందుకు తీసుకువస్తోందని స్పష్టం చేశారు. అలాగే విశాఖ బీచ్‌లలో లభించే ఖనిజ సంపదను కూడా త్వరలోనే వినియోగంలోకి తీసుకురానున్నట్లు వెల్లడించారు.

## అమరావతిలో 114 సంస్థలకు భూముల కేటాయింపు

మంత్రి నారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. అమరావతిలో ఇప్పటివరకు మొత్తం 114 సంస్థలకు 1,269 ఎకరాల భూమిని కేటాయించారు. ఇందులో 70 ప్రభుత్వ సంస్థలు, 44 ప్రైవేటు సంస్థలు ఉన్నాయి. అయితే, ఈ మొత్తం 114 సంస్థల్లో 3 సంస్థలు కొన్ని కారణాల వల్ల తమ కేటాయింపులను రద్దు చేసుకోగా.. మరో 3 సంస్థలకు గతంలో కేటాయించిన స్థలానికి బదులుగా వేరే చోట భూమిని కేటాయించినట్లు మంత్రి వివరించారు. అమరావతిలో స్టూడియోలు లేదా ఇతర సంస్థల స్థాపన కోసం తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రతిపాదనలు రాలేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. అయితే, ముంబైకి చెందిన కొన్ని ప్రముఖ సినీ, వ్యాపార సంస్థలు అమరావతిలో పెట్టుబడులు పెట్టేందుకు, భూముల కోసం ముందుకు వచ్చాయని తెలిపారు. రాజధానిలో భూములు కోరుతూ ముందుకు వచ్చే సంస్థల ఆర్థిక సామర్థ్యాన్ని నిశితంగా పరిశీలించిన తర్వాతే కేటాయింపులు జరుగుతాయని మంత్రి చెప్పారు. అందుకోసం సదరు సంస్థల ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్లు, బ్యాలెన్స్ షీట్లను సమర్పించాలని కోరుతున్నట్లు వెల్లడించారు. రాజధాని నిర్మాణ పనులకు ఎలాంటి డీజిల్ కొరత లేదని మంత్రి నారాయణ స్పష్టం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో దేశవ్యాప్తంగా భారీ నిర్మాణాలను వాయిదా వేసుకోవాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించినప్పటికీ.. అమరావతి రాష్ట్ర భవిష్యత్తు, రాజధాని కావడంతో పనులను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని చెప్పారు. రాజధాని కోసం 29 వేల మంది రైతులు ఎంతో నమ్మకంతో తమ భూములను త్యాగం చేశారని, కానీ గత ఐదేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తిగా నిలిచిపోయిందని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా పనులను నిలిపివేస్తే రైతులు కోలుకోలేని విధంగా నష్టపోతారని, వారి ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యత అని నారాయణ పేర్కొన్నారు. రైతులు ఇబ్బంది పడకుండా రాజధాని నిర్మాణాన్ని మరింత వేగవంతం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.




## పదోన్నతితో ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీసింగ్ సేవలను అందించాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖలో ఎస్.ఐలుగా విధులు నిర్వహిస్తూ సిఐలుగా పదోన్నతి పొందిన వారు శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ముగ్గురు ఎస్ఐలు కె కమలాకర్, యం మురళి, యు వెంకటకృష్ణయ్య పదోన్నతి పొందారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సిఐలుగా పదోన్నతి పొందడం బాధ్యతను మరింత పెంచుతుందని, సిఐగా విధి నిర్వహణలో అంకిత భావంతో, నిబద్ధత, నిజాయితీతో ప్రజలకు సుదీర్ఘమైన సర్వీస్ చేస్తూ, పోలీస్ శాఖ గౌరవం, ప్రతిష్ట పెరిగే విధంగా ఎటువంటి రిమార్క్ లేకుండా బాధ్యతలు నిర్వహిస్తూ ఉన్నతాధికారుల మన్ననలు అందుకోవాలన్నారు. భవిష్యత్‌లోనూ ప్రజలకు మెరుగైన ఉత్తమ పోలీసింగ్ సేవలను అందించాలని ఆకాంక్షించారు.

## బ్లాక్ బెల్ట్ టెస్ట్ పోటీలలో పొదిలి రాజు కరాటే సెంటర్ కరాటే విద్యార్థుల ప్రతిభ

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 30)





ఇటీవల ఒంగోలులో జరిగిన బ్లాక్ బెల్ట్ టెస్ట్ పోటీలలో పొదిలి రాజు కరాటే సెంటర్ కరాటే విద్యార్థులు మరిపూడి ప్రసాద్, సన్నిబోయిన రామాంజనేయులు బ్లాక్ బెల్ట్ ఫస్ట్ డాన్‌లు సాధించడం జరిగింది. వీరు ఇరువురు చిన్ననాటి నుండి రాజు కరాటే మాస్టర్ వద్ద ప్రాక్టీస్ చేస్తూ మధ్యలో వచ్చిన ఒడిదుడుకులను ఎదుర్కొని ఎంతో ప్రయాసపడి, శ్రమించి పోరాట పటిమ చూపి, బ్లాక్ బెల్ట్ పోటీలలో విజేతలుగా నిలిచారు. ఈ సందర్భంగా జరిగిన అభినంద సభలో ముఖ్య అతిథులుగా పొదిలి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సాహెబ్, డాక్టర్ భరత్ చంద్ర చేతుల మీదుగా బ్లాక్ బెల్ట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగింది. కరాటే విద్య దేహ దారుఢ్యానికి, ఆరోగ్యానికి, క్రమశిక్షణకు ఎంతో దోహదపడుతుందని ఏఎంసీ చైర్మన్ ఇమాం సాహెబ్ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కరాటే విద్యలో ఫ్లయింగ్ కిక్స్, కిక్ జంప్స్, స్పారింగ్ లలో నిష్ణాతులైన, ఎన్నో స్టేట్ నేషనల్ పోటీలలో ఛాంపియన్లుగా నిలచిన మరిపూడి ప్రసాద్, రామాంజనేయులును డాక్టర్ భరత్ చంద్ర ప్రత్యేకంగా అభినందించారు. తాను కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరాటే మాస్టర్ చిన్నరాజు, మరిపూడి ప్రసాద్, రామాంజనేయులు, స్పారింగ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ అభినంద సభలో కరాటే మాస్టర్ కటారి చిన్న రాజు, మాజీ వార్డు మెంబర్ మస్తాన్, విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఘనంగా వేంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ అభినందన సభ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

వ్యవసాయ శాఖలో గత 38 సంవత్సరాలుగా వివిధ హోదాలలో పనిచేసి ఆదివారం ఉద్యోగ విరమణ పొందుచున్న ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా సహాధ్యక్షులు యం వేంకటేశ్వరరావు ఉద్యోగ విరమణ అభినందన సభ శనివారం యన్‌జిఓ హోమ్‌లో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా వ్యవసాయ శాఖాధికారి యస్ శ్రీనివాసరావు, సభాధ్యక్షులుగా ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు కె శరత్‌బాబు వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా రాష్ట్ర అగ్రికల్చర్ సబార్డినెట్ సర్వీసెస్ రాష్ట్ర అధ్యక్షులు పి సాయికుమార్, ప్రధాన కార్యదర్శి ఏ రవి కుమార్, ఎపియన్‌జిఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా కార్యదర్శి అర్‌సిహెచ్ కృష్ణారెడ్డి, గుంటూరు జిల్లా కార్యదర్శి శ్యామ్ కుమార్, కర్నూల్ జిల్లా కార్యదర్శి కాశన్న, మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ పి మాధవి, జిల్లా కన్వీనర్ సిహెచ్ శిరీష, అగ్రికల్చర్ మినిస్టీరియల్ అసోసియేషన్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కె గోపిచంద్, అగ్రికల్చర్ ఎక్స్‌టెన్షన్ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర సహాధ్యక్షులు టి శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయశాఖ మాజీ అధికారులు వాణీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ యం వేంకటేశ్వరరావు డిపార్ట్మెంట్‌లో నిబద్ధతతో పనిచేసిన వ్యక్తి అని, నిజాయితీతో డిపార్ట్మెంట్ లో ఎంతో మందికి సహాయం చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఎపియన్‌జిఓ అసోసియేషన్‌కు ఆయన చేసిన సేవలు మరచి పోలేని వని వక్తలు మాట్లాడారు.








షణ్ముఖ
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
31.05.26 ఆదివారం


## వీఆర్వోలకు బెదిరింపు కాల్స్..!

(షణ్ముఖ వెలుగు, బల్లికురవ, మే 30)

మండలంలో పనిచేసే ఎండిఓ, పంచాయతీ సెక్రటరీ, జూనియర్ అసిస్టెంట్, ముగ్గురు వీఆర్వోలకు ఏసీబీ అధికారులమంటూ ఫోన్ కాల్స్ వచ్చిన సంఘటన కలకలం రేపుతోంది. మీ చిట్టా మా దగ్గర ఉందని, నగదు పంపకుంటే అరెస్టు చేస్తామని బెదిరించినట్లు సమాచారం. అయితే ఏసీబీ అధికారులు అంటూ ఫోన్ చేసిన వ్యక్తి ఒకే నెంబర్ నుంచి ఒకరిద్దరిని కాన్ఫరెన్స్‌లో పెట్టి మాట్లాడినట్టు తెలుస్తోంది. ఈ వ్యవహారం మండల కార్యాలయంలో చర్చనీయాంశంగా మారింది. ఒక వీఆర్వో బెదిరింపులకు భయపడి సుమారు రూ.1 లక్షకు పైగా నగదు పంపినట్లు సమాచారం. మొత్తం మీద ఈ కలకలం రేపిన సంఘటన పై పోలీసులు రహస్యంగా ఆరా తీస్తున్నట్లు తెలిసింది. అయితే సదరు ఉద్యోగస్తులు ఆ ఫోన్ నెంబర్‌కు తిరిగి కాల్ చేయగా ట్రూ కాలర్‌లో ఎక్స్ ఏసీబీ రాజన్నగా వస్తున్నట్లు ఆ అధికారులు చర్చించుకుంటున్నారు.

## గుంటుపల్లి పరిష్కారం 'గబ్బు"కు



### వెలుగు కథనంతో కదిలిన అధికారులు
### శనివారం రోడ్డు మార్జిన్‌లోని పేడ దిబ్బలు తొలగింపు
### హర్షం వ్యక్తం చేసిన గ్రామ ప్రజలు




(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 30)

గుంటుపల్లి లో "గబ్బు" పంచాయతీ అన్న కథనం పై అధికారుల్లో చలనం వచ్చింది. మండల పరిషత్ అధికారులు పారిశుధ్యం గురించి పట్టించుకోని పరిస్థితుల్లో గుంటుపల్లి పంచాయతీ మూలెవారిపల్లిలో మూడు కుటుంబాల మధ్య వివాదాలు జరుగుతున్నాయి. కేవలం ఒక్క పేడ దిబ్బను తొలగించలేని దుస్థితిలో పీసీపల్లి మండల పరిషత్ అధికారులు ఉన్నారన్న కథనాన్ని షణ్ముఖ వెలుగులో శనివారం ప్రచురించడంతో జిల్లా స్థాయి అధికారులు స్పందించారు. శనివారం షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితమైన కథనానికి జిల్లా పంచాయతీ అధికారి మండల స్థాయి అధికారుల పై తీవ్ర అసహనం వ్యక్తం చేసినట్లు సమాచారం. సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించి ఫొటోలతో తనకు నివేదిక పంపాలని ఆదేశించడంతో అధికారులు ఉరుకులు, పరుగులు మీద పేడ దిబ్బలను పంచాయతీ కార్యదర్శి షర్మిల దగ్గరుండి తొలగించారు. జేసిబితో పాటు 5 ట్రాక్టర్లను పెట్టి మరీ పేడ దిబ్బలను తొలగించారు. దీంతో మూలెవారిపల్లి గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. 5 నెలలుగా పీసీపల్లి మండల పరిషత్ అధికారులు చుట్టూ తిరిగినా పరిష్కారం కాని పరిస్థితుల్లో షణ్ముఖ వెలుగు దినపత్రికలో ప్రచురితమైన వార్తకు జిల్లా అధికారులు స్పందించడం ఆనందదాయకమని బాధితులు గవిరెడ్డి లక్ష్మమ్మ, రజినిలు వెలుగు యాజమాన్యంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో మాకేం పని
గుంటుపల్లిలో "గబ్బు" పంచాయితీ...

ఇళ్ళ మధ్య, రోడ్డు మార్జిన్‌లో పేడ దిబ్బ
దిబ్బ తొలగింపుకు 5 నెలలుగా పోరాటం
పీసీపల్లి మండలంలో స్వచ్ఛభారత్ ఎక్కడ అంటున్న ప్రజలు
నిద్రావస్థలో కార్యదర్శి, ఎంపిడిఓ
పోలీస్ స్టేషన్‌కు చేరిన దిబ్బ పంచాయితీ
ఘర్షణలు జరిగే పరిస్థితులున్నా పట్టించుకోని పంచాయతీ అధికారులు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 29)



## ఆవులూరి యలమందను పరామర్శించిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 30)

తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద సతీమణి, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు ఆవులూరి నాగేశ్వరి కేదార్నాథ్ పర్యటనలో శుక్రవారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు, యువ నేత కందుల విగ్నేష్ రెడ్డి శనివారం రాత్రి పొదిలిలోని ఆవులూరి యలమంద నివాసానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా యలమందను పరామర్శించి ధైర్యం చెప్పారు. మీపైన చాలా మంది ఆధారపడి ఉన్నారని, వారందరికీ మీరే ధైర్యం చెప్పాలన్నారు ఈ కష్ట సమయంలో కుటుంబానికి పార్టీ, తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆవులూరి నాగేశ్వరి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన భగవంతుడిని ప్రార్థించారు.

## ఆపరేషన్ క్లీన్ స్వీప్ ను ఉద్యమంగా కొనసాగించాలి

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, మే 30)

శుభ్రతకు ప్రాధానమిస్తూ ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ క్లీన్ స్వీప్ కార్యక్రమాన్ని ఉద్యమంలా కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత అన్నారు. మార్కాపురం పట్టణంలోని (తరువాయి 4లో...)

## అవయవ దానం... గొప్పకార్యం

### లక్ష్మయ్య కుటుంబ సభ్యులకు కలెక్టర్ సత్కారం
### కిమ్స్ వైద్య బృందానికీ ప్రత్యేక అభినందనలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

అవయవ దానం ఎంతో గొప్ప కార్యమని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు చెప్పారు. కొమ్మూరి లక్ష్మయ్య అవయవాలను దానం చేసేందుకు అంగీకారం తెలిపిన అతని భార్యను, కుటుంబ సభ్యులను శనివారం ప్రకాశం భవనంలోని తన కార్యాలయంలో కలెక్టర్ ప్రత్యేకంగా సత్కరించారు. ప్రకాశం జిల్లాలోనే తొలిసారిగా ఈ అవయవాలను సమర్థంగా ట్రాన్స్ ప్లాంటేషన్ చేసిన కిమ్స్ వైద్య బృందాన్ని కూడా ఆయన అభినందించారు. ఒంగోలు నగర శివారులోని ముక్తినూతలపాడు ప్రాంతానికి చెందిన కొమ్మూరి లక్ష్మయ్య ( 52) ఒంగోలులోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ఇంటి పెద్దను కోల్పోయి తీవ్రదుఃఖంలో ఉన్నప్పటికీ ఆ పేద కుటుంబ సభ్యులు పెద్దమనసు చూపారు. లక్ష్మయ్య అవయవాలను దానం చేసేందుకు ముందుకు వచ్చారు. దీనితో కిమ్స్ వైద్యులు అతని కాలేయం, కిడ్నీలు, కళ్ళను తీసి ఇతరులకు ఉపయోగపడేలా చర్యలు తీసుకున్నారు. ఒక కిడ్నీని తమ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగికి విజయవంతంగా అమర్చారు. మరో కిడ్నీని గుంటూరు రమేష్ ఆసుపత్రికి, కళ్ళను ఎల్.వి. ప్రసాద్ కంటి ఆసుపత్రికి పంపారు. డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు ద్వారా ఈ విషయం తెలుసుకున్న కలెక్టర్ లక్ష్మయ్య కుటుంబ సభ్యులైన భార్య నాగదేవి, కుమారుడు షాలోమ్ రాజ వర్ధన్, కూతుళ్లను, అల్లుళ్లను తన చాంబర్ కు పిలిచి సత్కరించారు. లక్ష్మయ్య అవయవాలను దానం చేయడానికి ముందుకు వచ్చి ఇతరులకు స్ఫూర్తిగా నిలిచారని ప్రశంసించారు. జీవనదాన్ సర్టిఫికెటును ప్రదానం చేశారు. లక్ష్మయ్య భార్యకు ఒంగోలు మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికురాలుగా ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. కాగా, లక్ష్మయ్య వైద్య ఖర్చులకు అయిన 70 వేల రూపాయలను ఆ కుటుంబానికి చెక్ రూపంలో కిమ్స్ వైద్యులు తిరిగి ఇచ్చేశారు. లక్ష్మయ్య కుమారుడు ప్రస్తుతం ఐటిఐ రెండవ సంవత్సరం చదువుతున్నాడని, కోర్సు పూర్తికాగానే తమ వద్దే ఉద్యోగం ఇస్తామని కూడా వైద్యులు తెలిపారు. తమ మేనేజ్మెంట్ దృష్టికి తీసుకువెళ్లి మరో లక్ష రూపాయల ఆర్థిక సహాయం కూడా అందేలా చూస్తామని వారు ప్రకటించారు. అవయవదానాన్ని ప్రోత్సహించి, దాత కుటుంబానికి అండగా ఉండేందుకు ముందుకు వచ్చిన కిమ్స్ వైద్య బృందాన్ని కూడా కలెక్టర్ సత్కరించారు. ఈ కార్యక్రమంలో డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, కిమ్స్ సి.ఓ.ఓ. అంకిరెడ్డి, మెడికల్ డైరెక్టర్ శ్రీహరి రెడ్డి, వైద్యులు రమేష్ బాబు, రమణారెడ్డి, రామకృష్ణ, జగదీష్, బాల మరళి, అనిల్ కుమార్ ఉన్నారు.

## పారిశుధ్యం, తాగునీటి పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ పి రాజాబాబు




(షణ్ముఖ వెలుగు, కొరిశపాడు, మే 30)

పారిశుధ్యం, త్రాగునీటి పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు స్పష్టం చేశారు. ప్రజలకు సురక్షితమైన త్రాగునీరు అందించేందుకు మరింత దృష్టి సారించాలన్నారు. ' పల్లెనిద్ర ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రాత్రి అద్దంకి నియోజకవర్గం, కొరిశపాడు మండలంలోని పి గుడిపాడు గ్రామంలో నిద్రించిన జిల్లా కలెక్టర్ శనివారం వేకువ జామునే గ్రామంలో విస్తృతంగా పర్యటించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణ, త్రాగునీటిని సరఫరా చేస్తున్న తీరును ప్రత్యక్షంగా పరిశీలించారు. గ్రామస్తులతో మాట్లాడి ఈ సేవలతోపాటు స్థానిక సమస్యలపై ఆరా తీశారు. వారి నుంచి అర్జీలను స్వీకరించారు. తొలుత సచివాలయం ను సందర్శించి సచివాలయ రికార్డ్స్‌ను పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామంలోని ఫీడర్ చానెల్స్ లో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు. డ్వామా అధికారులను పనుల వివరాలు, కూలీలకు వేతనం చెల్లింపు వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎస్‌సి కాలనీ వాసులు విజ్ఞప్తి మేరకు స్మశాన వాటిక స్థలాన్ని పరిశీలించగా, వర్షాల సమయంలో చాలా ఇబ్బందిగా ఉందని, స్మశాన వాటిక స్థలం ను మట్టి తోలించి మెరక చేయించాలని, అలాగే రోడ్డు బాట వేయించాలని కాలనీ వాసులు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేయగా, దానికి సంబంధించిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్సి కాలనీని సందర్శించి ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ జరుగుతున్న తీరును పరిశీలించారు. తడి చెత్త, పొడి చెత్తను ఇంటి వద్దే వేరు చేయాలని ప్రజలకు సూచించారు. పారిశుద్ధ్య నిర్వహణలో ప్రజలు కూడా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. అలాగే స్వచ్ఛ రథం వినియోగం పై కాలనీ వాసులకు జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మంచినీటి ఓవర్‌హెడ్ ట్యాంకును పరిశీలించి, నీటిని క్లోరినేషన్ చేస్తున్న విధానంపై కలెక్టర్ ఆరా తీశారు. (తరువాయి 4లో...)

## ప్రైవేటు నుంచి ప్రభుత్వ పాఠశాలలో చేరడం అభినందనీయం

### జిల్లా విద్యాశాఖాధికారి సామ సుబ్బారావు



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 30)
ప్రైవేటు పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు చేరడం ఎంతో అభినందనీయమని మార్కాపురం జిల్లా విద్యాశాఖాధికారి సామా సుబ్బారావు అన్నారు. శనివారం పట్టణంలో కనిగిరి, పీసీ పల్లి, హనుమంతునిపాడు, వెలిగండ్ల, సిఎస్‌పురం, పామూరు మండలాల మండల విద్యాశాఖ అధికారులు, వివిధ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక పామూరు బస్టాండ్‌లో మనవహారాన్ని నిర్వహించారు. అనంతరం పట్టణంలోని పలు ప్రాంతాలలో క్యాంపెయిన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశఖధికారి సామా సుబ్బారావు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా నాణ్యమైన విద్యా బోధన జరుగుతుందని, పాఠశాలలో విద్యార్థులకు ఆరోగ్యకరమైన డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం, ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్ తదితర పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ఆయన అన్నారు. తల్లిదండ్రులు ఆర్భాటాలకు పోయి తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలో చేర్పించి డబ్బును వృధా చేసుకోవద్దని సూచించారు. ఈకార్యక్రమంలో ఉప విద్యాశాఖ అధికారి మామిళ్ళపల్లి శ్రీనివాసులు, కనిగిరి పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి, కనిగిరి మండల విద్యాశాఖ అధికారులు సుబ్బారావు , యువి నారాయణరెడ్డి, సిఎస్ పురం ఎంఈఓ రాజాల కొండారెడ్డి, వెలిగండ్ల ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి, పీసీ పల్లి ఎంఈఓ సంజీవి , శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయులు లక్ష్మీ, సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## పేద విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి

### విద్యార్థులు చదువుతోపాటు విజ్ఞానం, నైపుణ్యం పెంపొందించుకోవాలి

### మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

### కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి డాక్టర్ స్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 30)
పేద విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రూ. 95 లక్షలతో నిర్మించనున్న నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి మంత్రి డాక్టర్ స్వామి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేద విద్యార్థుల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. విద్యార్థులకు కావలసిన అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం. విద్యా వ్యవస్థలో మంత్రి లోకేష్ విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. యువతకు విద్యతోపాటు నైపుణ్య శిక్షణ అందిస్తున్నాం. స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డు కార్యాలయాల ద్వారా స్థానిక యువతకు నైపుణ్య శిక్షణ ఇచ్చి వర్క్ ఫ్రం హోం ద్వారా ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాం. విద్యార్థులు చదువుతో పాటు విజ్ఞానం, నైపుణ్యం పెంపొందించుకోవాలి. ప్రతి విద్యార్థి పుస్తకాలు చదవడం అలవాటుగా మార్చుకోవాలి. విద్యార్థుల్లో పుస్తక పఠనం పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మంత్రి డోలా స్వామి అన్నారు.

## పారిశుధ్యం, తాగునీటి పథకాల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు



ఈ ప్రాంగణంలో పారిశుద్ధ్య నిర్వహణ, క్లోరినేషన్ ప్రక్రియలో నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. అనేక ఖనిజాలతో కూడిన ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ నీటినే తాగేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని కలెక్టర్, ఆర్ డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. తదుపరి గ్రామస్థులతో మాట్లాడుతూ అనేక ఖనిజాలతో కూడిన ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఈ నీటినే తాగాలని సూచించారు. అనంతరం గ్రామంలో పండిస్తున్న దొండ పంట ను పరిశీలించి, సంబంధిత రైతులతో మాట్లాడారు. ఉద్యాన పంటలను ప్రభుత్వం ప్రోత్సహించడం జరుగుచున్నదని, సంబంధిత రైతులకు అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వ పరంగా అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం సచివాలయ ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ మొక్కలను నాటారు. అనంతరం మేదరమెట్లలోని సమగ్ర రక్షిత మంచినీటి పథకాన్ని కలెక్టర్ సందర్శించారు. ఎంతో కీలకమైన ఈ పథకం నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని ఆయన స్పష్టం చేశారు. స్టోరేజీ ట్యాంకు, ఫిల్టర్ కేంద్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించి సిబ్బంది విధులపై ఆరా తీశారు. నీటి శుద్ధీకరణలో ప్రభుత్వ నిర్దేశాలను తప్పక పాటిస్తూ, ప్రజలకు సురక్షిత మంచి నీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో చిరంజీవి, డ్వామా పిడి జోసఫ్ కుమార్, డిపిఓ వెంకటేశ్వరరావు, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ నాగేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





## ఆపరేషన్ క్లీన్ స్వీప్ ను ఉద్యమంగా కొనసాగించాలి

కంభం సెంటర్‌లో శనివారం నిర్వహించిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డితో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మురుగు కాల్వలలో ప్లాస్టిక్ వ్యర్థాలు, బాటిల్స్ వేయకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్లాస్టిక్ తో పర్యావరణానికి తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. దీన్ని అరికట్టాల్సిన బాధ్యత అందరి పైన ఉందని తెలిపారు. ప్లాస్టిక్ రహిత మార్కాపురం లక్ష్యంగా ప్రజల భాగస్వామ్యంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ పట్టణంలో కాలువలన్నీ శుభ్రం చేయాలన్నారు. ఎక్కడైనా అశుభ్రంగా ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజలను కోరారు. అందరి భాగస్వా మ్యంతో ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేరు ద్దామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో ప్రభాకర్, మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మున్సిపల్, అటవీ శాఖ సిబ్బంది, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.





## ఆవులూరి యలమందను పరామర్శించిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి



## ముగిసిన బికేఎంయు జాతీయ కౌన్సిల్ సమావేశాలు




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)
భారతీయ ఖేత్ మజ్దూర్ యూనియన్ బీకేఎంయు జాతీయ జనరల్ కౌన్సిల్ సమావేశాలు ఒంగోలులోని మల్లయ్య లింగం భవన్ లో మూడురోజుల పాటు జరిగాయి. ఈ సమావేశాలకు జాతీయ అధ్యక్షులు ఎన్ పెరియాస్వామి, జాతీయ ప్రధాన కార్యదర్శి గుల్జార్ సింగ్ గోరియా తో పాటు దాదాపు 16 రాష్ట్రాల నుండి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు ప్రభుత్వం అధికారంలో ఉందని, చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలు,వాగ్దానాలు చేసి పేదలను మర్చిపోయారని అన్నారు, రాష్ట్రంలో ఉన్న ప్రభుత్వ భూములన్నీ పారిశ్రామికవేత్తలకు దోచిపెడుతున్నారని, పేదల దగ్గర ఉన్న ప్రభుత్వ భూములు కూడా లాక్కోవడానికి పి ఓ టి చట్టాన్ని సవరణ చేశారని, పేదల దగ్గర ఉన్న కాస్త భూములు కూడా లాక్కుంటున్నారు అని అన్నారు. పేదవాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి నాలుగు లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇస్తానని నమ్మబలికి, ఇప్పటికి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఆలోచన రాకపోవడం శోచనీయమని అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టాన్ని రద్దు చేసి కొత్త చట్టం జి గ్రామ్ జి వల్ల పేదలకు అన్యాయం జరుగుతుందని తెలిసిన చంద్రబాబు ప్రభుత్వం అసెంబ్లీలో ఒక చట్టాన్ని వ్యతిరేకిస్తూ తీర్మానం చేయకపోవడం కూడా దుర్మార్గమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదలు మరింత ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న పేదల సమస్యలపై ఎప్పటికప్పుడు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఉద్యమిస్తూనే ఉన్నదని, ప్రభుత్వ భూములు పంచాయింతవరకు భూ పంపిణీ చేసి పంచేంతవరకు భూ పోరాటాలు ఆంధ్రప్రదేశ్లో ఆగవని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు చేయడం జరిగిందని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తెలిపారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించి కొత్త చట్టం జి గ్రామ్ జి చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని, గ్రామీణ పేదలకు భూమికోసం,భుక్తి కోసం, ఉపాధి, పక్కా గృహాలు,ఇళ్ల స్థలాలు, పేదలకు దినసరి కూలీ పెంపు కోసం, సామాజిక పెన్షన్లు, సామాజిక భద్రత, పెన్షన్లు 6000కు పెంపు, దళితులపై దాడులు అరికట్టాలని, పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం అందించాలని, ఆగస్టు 6 నుండి 15 వరకు సిపిఐ నిర్వహించే గ్రామీణ ప్రాంతాల్లో పాదయాత్రలు, మరియు సెప్టెంబర్ 22 న చలో ఢిల్లీ కార్యక్రమానికి అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం బి కే యం యు సంపూర్ణంగా మద్దతునిస్తూ పాల్గొనాలని, సంఘ సభ్యత్వం పరిపూర్తి చేసి, డిసెంబర్ 31 నాటికి గ్రామ సంఘాల కమిటీలు, మండల నియోజకవర్గ కమిటీలు 2027, మార్చి 31 నాటికి, రాష్ట్ర మహాసభలు జూన్ 30 కి,పరి పూర్తి చేసుకుని 2027,సెప్టెంబర్ లో జరిగే జాతీయ మహాసభలకు సిద్ధమవ్వాలని, మహాసభలు ఏకగ్రీవంగా తీర్మానం చేసినట్లు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ తెలిపారు. ఈ సమావేశాల్లో ఆంధ్రప్రదేశ్ నుండి రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ ఆర్ వెంకట్రావు, రాష్ట్ర సెక్రెటరీ సి సుబ్రహ్మణ్యం టీ కృష్ణప్పలు పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, పొదిలి, మే 30)
మండలంలోని మూగచింతల గ్రామంలో తెలుగు యువత దాసరి మహీందర్ సోదరుడు దాసరి మహేష్, తేజస్వినిల కుమార్తె మహీరా జన్మదిన వేడుకలకు శనివారం రాత్రి వైభవంగా జరిగాయి. ఈ జన్మదిన వేడుకలకు మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువనేత కందుల విగ్నేష్‌రెడ్డి హాజరై చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పొదిలి పట్టణ తెలుగు యువత అధ్యక్షులు షేక్ కాలేషా, మాజీ వార్డు మెంబర్ జ్యోతి మల్లిఖార్జున, సుబ్బారావు, జహీర్, రబ్బాని, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.









# వర్జీనియా పొగాకు మార్కెట్ సంక్షోభం పై మంత్రికి వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

వర్జీనియా పొగాకు మార్కెట్ సంక్షోభం గురించి వివరించి పరిష్కారం చేయ కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చ ఆధ్వర్యంలో మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామికి వినతి పత్రం అందచేసి వారి ద్వారా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి పంపించాలని కోరారు. గత పలు సంవత్సరాలుగా మే నెలాఖరు నాటికి పొగాకు వేలం కేంద్రాలు ద్వారా పొగాకు అమ్మకాలురమారమి 70 మిలియన్ కిలోలు జరిగేవి. అట్లాంటిది ఈ సంవత్సరం రమారమి 10 మిలియన్ కిలోలు లోపేఅమ్మకాలు జరగడం సంక్షోభ తీవ్రతకు నిదర్శనం.రోజు వారి వేలంలో అమ్మకానికి తెచ్చిన పొగాకు బేళ్ళలో 3వ వంతుపైబడి అమ్మకానికి నోచుకోకతిరిగి వెనక్కి తీసుకెళ్లే పరిస్థితులు నెలకొన్నవి. ఇందుమూలంగా రైతులు తీవ్ర కష్ట నష్టాలకు గురవుతున్నారు. ఈ పరిస్థితులలో పొగాకు రైతులు తీవ్ర నిరసనను తెలియజేసినా వ్యాపారులు నుండి గాని అధికారుల నుండి గాని ఆమోదయోగ్య సమాధానములేదు. ఈ పరిస్థితులు ఇలానే కొనసాగితే పొగాకు అమ్మకాలు 2027 సంవత్సరంలో కూడా పూర్తికాదు. అంతకాలం రైతులు పొగాకు చెడిపోకుండా కాపాడటం కష్టతరమవుతుంది. ఇటీవల సంవత్సరాలలో ఇలాటి ప్రతికూల పరిస్థితులు రైతులు ఎదుర్కోవటం ఇదే మొదటిసారి.ఈ పరిస్థితులలో మార్పుతెచ్చి రైతు ప్రయోజనాలను కాపాడవలచిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది.అందుకు క్రింది చర్యలు చేపట్టవలచినదిగా సంయుక్త కిసాన్ మోర్చా డిమాండ్ చేస్తున్నది. పొగాకు రైతులు నష్టపోకుండా కాపాడేందుకు, పొగాకును సరియైనస్థితిలో ఉంచేందుకు పొగాకుకొనుగోళ్లు ముమ్మరం చేయాలి. ఇందుకు పొగాకు కొనుగోళ్ళకు కేవలం వ్యాపారుల మీదే ఆధారపడకుండా కేంద్ర ప్రభుత్వ ఏజన్సీల ద్వారా మరియు రాష్ట్ర ప్రభుత్వ పొగాకు ఉత్పత్తిదార్ల సహకారయూనియన్ ద్వారా జరిపించాలి.కేంద్ర ప్రభుత్వం తక్షణం పొగాకు కొనుగోళ్ళకు రూ. 500 కోట్లు కేటాయించేలాగు రాష్ట్రప్రభుత్వం తనపలుకుబడి ఉపయోగించాలి. అదనపు పొగాకును (నిల్వ) వినిమయంలోకి తీసుకురావాలి, అందుకు ఉత్పత్తి క్రమ బద్ధీకరణ చర్యలుచేపట్టి పటిష్టంగా అమలు పరచాలి. వ్యాపారులు వేలం వెలుపల అక్రమ కొనుగోళు ్ళ చేస్తున్నారు. తద్వారా సక్రమ కొనుగోళ్ళు మరిమందకొడిగా జరుగుతున్నాయి. దీన్ని తక్షణం కట్టడి చేయాలి. అందుకు వడిగట్టిన వ్యాపారులను కఠినంగా శిక్షించాలి. అధికసాగు వాతావరణ స్థితిగతుల మూలంగా కొంత జరిగే అవకాశాన్ని కాదనలేం. దీన్ని అడ్డు పెట్టుకొని విపరీత స్థాయిలో అదనపు ఉత్పత్తి చేసేవారిని, అనుమతి లేకుండా సాగు చేసేవారిని కట్టడి చేసే చర్యలకు స్వస్తి చెప్పి రైతులకు మేలు చేస్తున్నామనే పేరిట స్వేచ్ఛగా అనధికార సాగును ప్రోత్సహించే విధానాలను "ప్రీవారికేటర్స్" ద్వారా పొగాకు వ్యాపారులు బోర్డ్ చేతనే అమలు చేయించటం సంక్షోభానికి ప్రధాన కారణం. దీన్ని అరికట్టాలి. ఆ భాధ్యతను బోర్డు నిక్కచ్చిగా అమలు చేయాలి. ఈ కార్యక్రమంలో చుండూరి రంగారావు, కె వీరారెడ్డి, జయంతి బాబు, వడ్డే హనుమారెడ్డి, ఎస్ లలిత కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతులు







(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 30)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన తరగతుల్లో భాగంగా శనివారం విద్యార్థులతో ముందుగా పుస్తక పఠనం చేపించి అనంతరం వారికి ఖోఖో పోటీలు నిర్వహించారు. అజీస్ తల్లి అక్తరున్నిస బేగం పేరు మీద పిల్లలకు స్నాక్స్ శీతల పానీయాలు అందించి వారి ప్రేమకు పాత్రులైనారు. వారికి గ్రంథ పాలకుడు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమానికి మొత్తం 41 మంది విద్యార్థులు హాజరైనట్లు గ్రంథాలయ పాలకుడు డి కోటేశ్వరరావు తెలియజేశారు.

# ప్రభుత్వ పాఠశాలల పరిరక్షణ మా ధ్యేయం యుటీయఫ్





(షణ్ముఖ వెలుగు, కనిగిరి, మే 30)

ప్రభుత్వ పాఠశాలల్లో ఇటీవల 10 వ తరగతి లో మంచి మార్కులు సాధించిన వారిని ప్రోత్షించే ఉద్దేశంతో కనిగిరి డివిజన్ యు టీ యఫ్ జిల్లా కార్యదర్శి పి రమణారెడ్డి అధ్యక్షతన 10 వ తరగతి విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు కార్యక్రమం జరిగింది. నియోజకవర్గం లోని ప్రతి మండలంలోని ప్రభుత్వ, జిల్లా పరిషత్, ఎయిడెడ్, మోడల్ స్కూల్, కెజిబివి స్కూల్స్‌లో మొదటి, రెండవ స్థానం మార్కులు పొందిన విద్యార్థులు 55 స్కూల్స్ నుండి 120 మందికి పుస్కారాలు అందించడం జరిగింది. ప్రత్యేక అతిధిగా విచ్చేసిన డా మాదల ప్రసాద్ సందేశం ఇస్తూ ఈ ప్రాంతంలో చదువే ప్రధాన ఆయుధం అని. ఈ స్థాయిలో మార్కులు సాధించిన మిమ్ములను యుటిఎఫ్ అభినందించడం హర్షనీయం అన్నారు. ముఖ్య అతిధిగా హాజరైన జిల్లా విద్యాశాఖధికారి సామా సుబ్బారావు మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్రంలో పాఠశాల విద్యాశాఖ ఏడి సుబ్బారెడ్డి ప్రోత్సాహంతో మార్కాపురం జిల్లా 3వ స్థానం సాధించిందని చెప్పారు. అందుకు కృషిచేసిన హెచ్‌ఎంలు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, యఇఒలకు ప్రత్యేక అభినందనలు అని చెప్పారు.వచ్చే విద్యాసంవత్సరం కూడా ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని, పాఠశాలల్లో 100% నమోదులు సాధించాలని కోరుకుంటున్నానన్నారు. అనంతరం మంచి మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లితండ్రులను, హెచ్‌యంలను మెడల్స్‌తో అభినందించారు. ఈ కార్యక్రమంలో యుటీయఫ్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా, ప్ర కా ఒ వి వీరారెడ్డి, జిల్లా కార్యదర్శులు ఏ పోతులురయ్య, పి తిరుపతయ్య, యం రాము, సీనియర్ నాయకులు మీగడ వెంకటేశ్వరరెడ్డి, మాలకొండారెడ్డి, కృష్ణమూర్తి, 6 మండలాల యుటియఫ్ నాయకులు పాల్గొన్నారు.

# సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

స్థానిక సిఐటియు జిల్లా కార్యాలయంలో సిఐటియు ఒంగోలు నగర కమిటీ ఆధ్వర్యంలో శనివారం సిఐటియు 56వ ఆవిర్భాదినోత్సవం సందర్భంగా కొత్త కూరగాయలు మార్కెట్ వద్ద సిఐటియు జెండా ఆవిష్కరణ సిఐటియుజిల్లా సీనియర్ నాయకులు దామా శ్రీనివాసులు ఆవిష్కరణ చేశారు. 56వ దినోత్సవ సభకు సిఐటియు ఒంగోలు నగర కోకన్వీనర్ బివి రావు అధ్యక్షత వహించారు. సభలో సిఐటియుజిల్లా ఉపాధ్యక్షులు జివి కొండారెడ్డి మాట్లాడుతూ సిఐటియు 1970 సంవత్సరంలో ఏర్పడి నుండి నేటి వరకు ఉద్యోగుల కార్మిక కర్షకుల ఐక్య పోరాటాలు నిర్వహిస్తూ, సమరశీలంగా పోరాటాలు నిర్వహిస్తుంది. ఈ రోజు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కేంద్ర కార్మిక సంఘాలు బ్రిటిష్ కాలం నుండి వచ్చిన కార్మిక చట్టాలన్నిటిని. కాలరాశి కార్మికులకు ఉద్యోగులకు భద్రత, ఉపాధి, కనీస వేతనాలు, కనీస చట్టాలు అమలయ్యే పరిస్థితి లేదు లేకుండా నాలుగు లేబర్ కోడ్స్ ను కార్పొరేట్ అదానీ, అంబానీ ఊడిగం విధంగా కార్మిక చట్టాలు మార్చే లేబర్ కోర్సు అమలు చేస్తా ఉంది ఈరోజు కార్మికులు అనేక పోరాటాలు ఫలితంగా ప్రపంచవ్యాప్తంగా మేడే స్ఫూర్తి ఉద్యోగుల కార్మికుల జరుపుకుంటున్నారు. ఆ రోజుల్లో పనిగంటలు తగ్గించాలి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని చెప్పేసి మనం మేడే కార్మిక ఉత్సవాల సభలో మేడే సందర్భంగా చెప్పుకుంటున్నాం. స్వాతంత్ర ఉద్యమంలో బిజెపి పార్టీ గానీ బిజెపి నాయకత్వం గానీ ఎక్కడ లేని పరిస్థితి. ఈ రోజు అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కార్మిక, కర్షిక సమస్యలు పరిష్కరించకుండా కార్పొరేట్ సంస్థల యాజమాన్యాలకి ఆర్థికంగా సమకూర్చే పద్ధతిలో ఉంది. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రానున్న రోజుల్లో ఉద్యోగులు, కార్మికులు ఐక్య పోరాట కార్యచరణలో పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కన్వీనర్ టి మహేష్, జిల్లా నాయకులు జి రమేష్, పి కల్పన, పారా శ్రీనివాసరావు, సిహెచ్ చిరంజీవి, నగర నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్‌డి హుస్సేన్, ఐవి కృష్ణమోహన్, జీవీ సుజాత, సిహెచ్ రాంబాబు, ఎం లక్ష్మీనారాయణ, వై రవి, యం బాబు, పి కోటేశ్వరరావు , భవన్ నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# హెల్మెట్లేని ప్రయాణం ప్రమాదకరం ఎస్ఐ బ్రహ్మనాయుడు



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 30)

హెల్మెట్ లేని ప్రయాణం ప్రమాదకరం అనే అంశం పై శనివారం నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 30 మంది హెల్మెట్ తలకు పెట్టుకోకుండా ప్రయాణం చేస్తున్న వాహనదారుల పై కేసులు నమోదు చేసినట్లు ఆయన పాత్రికేయులకు ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ బ్రహ్మనాయుడు మాట్లాడతూ మానవ శరీరంలో తల అతి ముఖ్యమైన భాగం అన్నారు. దేహంలో ఎక్కడ దెబ్బలు తగిలినప్పటికీ వాటిని తిరిగి కొంత కాలానికి నయం చేసుకోవచ్చన్నారు. కానీ వాహనదారులు ప్రయాణం చేసేటప్పుడు ప్రమాదవశాత్తులకు ఏ మాత్రం ఎక్కడైనా దెబ్బలు తగిలినట్లయితే వెంటనే ఆ మనిషికి ఎక్కువగా ప్రమాదం సంభవించే అవకాశాలు మెండుగా ఉంటాయన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెట్‌ను ఉపయోగించి ప్రమాదాల నుండి మీ జీవితాలు కాపాడుకోవాలని వాహనదారులకు విజ్ఞప్తిచేశారు. అలా ప్రభుత్వ నిబంధనలు పాటించని యెడల వాహనదారు నిజ జీవితంతో పాటు అతని పై ఆధారపడి ఎన్నో ఆశలతో జీవిస్తున్న కుటుంబ సభ్యులంతా చిన్నాభిన్నమైయ్యే పరిస్థితిని ఎదుర్కొకతప్పదని వాహనదాలకు ఎస్ఐ బహ్మనాయుడు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐతో పాటు వారి సిబ్బంది వచ్చి పాల్గొన్నారు.

# జిల్లా రిజిస్టార్ కి స్టాండింగ్ కమిటీ రద్దు చేసే హక్కు లేదు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

జిల్లా రిజిస్టార్ ఆళ్ల బాల వీరాంజనేయ స్వామి కేవలం ఎన్నికల అధికారి మాత్రమేనని, హైకోర్టు ఆదేశాలను పాటించటమే ఆయన విధి అని అలా కాకుండా సభ్యత్వాలు తయారు చేయకుండా ప్రస్తుతం ఉన్న పాలకవర్గాన్ని సంప్రదించకుండా నేరుగా ఎన్నికలకు వెళ్లడం చట్ట విరుద్ధమని జేయంబి చర్చి కార్యదర్శి యాదాల రాజశేఖర్, ట్రెజరర్ జగజ్జీవన్‌రామ్, సంఘ కాపరి జాన్ కెనడి తెలిపారు. జెఎంబిసి చర్చి ఆవరణలో జరిగిన మీడియా సమా వేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ట్రెజరర్ అయిన ఆళ్ల బాల వీరాంజనేయ స్వామి ప్రస్తుతం ఉన్న సంఘ స్టాండింగ్ కమిటీ ని సంప్రదించకుండా వారి దగ్గర ఉన్నటువంటి మెంబర్షిప్ విషయం కాని సంఘానికి అందించిన విషయాలు కానీ ఎటువంటి సమాచారం తీసుకోకుండా ఏకపక్షంగా ఎన్నికలకు వెళ్ళడాన్ని వారు తప్పుపట్టారు. జెఎంబిసి చర్చికి సంబంధించిన బైలాను పరిగణలకు తీసుకోకుండా ఆయన మోనోపలీగా వ్యవహరించారని తెలియజేశారు. ఏ సంస్థకు ప్రస్తుతం ఉన్న కమిటీని రద్దు చేసే హక్కు లేదని వారు స్పష్టం చేశారు. తమను సంప్రదించకుండా సీసీ కెమెరాలు కూడా తీసివేశారన్నారు. మీడియా సమావేశంలో పాలపర్తి సంతోష్, తెళ్ల రంజితం, తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడికి ఎన్‌ఫోర్స్‌మెంట్ ముమ్మరం



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

పేకాట ఆడుతున్న స్థావరంపై పోలీసులు దాడులు నిర్వహించి 20 మందిని అదుపులోకి తీసుకున్నారు. ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో అసాంఘిక కార్యకలాపాల పై ప్రత్యేక పోలీసు బృందాలు ఉక్కుపాదం మోపారు. ఈ క్రమంలో టాస్క్ ఫోర్స్ సీఐ భీమ నాయక్ ఆధ్వర్యంలో ఎస్ఐ యం నారాయణ, ఏఎస్ఐ మహబూబ్ బాషా, సిబ్బంది కలసి ఒంగోలు తాలూకా పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండాయపాలెం గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్న 20 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ.17,350 నగదు, 13 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. జూద క్రీడలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అలాగే జిల్లాలో ఎక్కడైనా ఇలాంటి కార్యక్రమాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే డయల్ 112 నంబర్‌కు లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9121102266కు మెసేజ్ ద్వారా తెలియజేయాలని ప్రజలను కోరారు.

## జూన్ 3న టెన్త్, ఇంటర్ ఫలితాల్లో టాపర్స్‌గా నిలిచిన వారికి సత్కారాలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

ఇటీవల ప్రకటించిన టెన్త్, ఇంటర్ ఫలితాల్లో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో టాపర్స్ గా నిలిచిన వారిని జూన్ 3వ తేదీ ఎన్టీఆర్ ప్రతిభ అవార్డులతో సత్కరించనున్నట్లు ఆల్ ఇండియా ఆల్ వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మెన్ ఆర్ ఏడుకొండలు, సెక్రెటరీ కే వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఒంగోలులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. పదవ తరగతిలో 1100 మంది విద్యార్థులు, ఇంటర్ లో 400 మంది టాపర్స్ కు సురారెడ్డిపాలెంలోని ఐఓసీ పెట్రోల్ బంకు వద్ద ఎన్టీఆర్ ప్రతిభ అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు. జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా ఈ అవార్డులు అందించనున్నట్లు తెలిపారు. ఇక నుండి ప్రతి ఏటా తాము ఈ అవార్డులను ఇవ్వనున్నట్లు వారు స్పష్టం చేశారు. ముందుగా ఎన్టీఆర్ ప్రతిభ అవార్డులకు సంబంధించిన కరపత్రాన్ని వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా వర్కర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ బాబు, ఆగస్ట్రాస్ ఎండి పి ఆంజనేయులు, శ్రేయ జీఎం ఎం శ్యాం బాబు, బి వెంకటేశ్వరరెడ్డి, సిరయ్య ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ డెవలప్మెంట్, తదితరులు పాల్గొన్నారు.

## హెల్మెట్ పై అవగాహన కల్పించిన సీఐ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

### కంభం సీఐ మల్లికార్జున





(షణ్ముఖ వెలుగు, కంభం, మే 30)

మార్కాపురం జిల్లా కంభంలో రోడ్డు భద్రతపై అవగాహన కల్పించేందుకు కంభం పట్టణంలోని ఆర్అండ్‌బి బంగ్లా వద్ద ప్రత్యేక హెల్మెట్ తనిఖీ డ్రైవ్ నిర్వహించినట్లు కంభం సీఐ మల్లికార్జున తెలిపారు. ఈ సందర్భంగా హెల్మెట్ ధరించకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించి, రోడ్డు భద్రతా నియమాల ప్రాముఖ్యతను వివరించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల సమయంలో తీవ్ర గాయాలు, ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై చట్టపరంగా చలానాలు విధించినట్లు తెలిపారు. ప్రతి వాహనదారుడు తన భద్రతతో పాటు కుటుంబ సభ్యుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రత్యేక తనిఖీ డ్రైవ్‌లు కొనసాగుతాయని, నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ మల్లికార్జున హెచ్చరించారు. రోడ్డు భద్రత విషయంలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి గాదె వెంకటరెడ్డి పార్థివ దేహానికి డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి నివాళులు

(షణ్ముఖ వెలుగు, అద్దంకి, మే 30)



ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నాయకుడు గాదె వెంకటరెడ్డి భౌతికకాయానికి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అద్దంకి నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ అశోక్ కుమార్ చింతలపూడి శనివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త, వెంకటరెడ్డి కుమారుడైన గాదె మధుసూదన్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను అశోక్ కుమార్ పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాదె వెంకటరెడ్డి మరణం ఉమ్మడి ప్రకాశం జిల్లా రాజకీయాలకే కాకుండా, రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటని పేర్కొన్నారు. ఐదుసార్లు ఎమ్మెల్యేగా, దేవాదాయ, ఎక్సైజ్ శాఖల మంత్రిగా ఆయన అందించిన సేవలు ఎల్లప్పుడూ గుర్తుండిపోతాయని కొనియాడారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, ఈ కష్టసమయంలో వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు ధైర్యాన్ని ప్రసాదించాలని ప్రార్థించారు.

# ఒంగోలు చేరిన మాలల ఐక్యత చైతన్య యాత్ర






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

హిందూపురం నుండి ఇచ్ఛాపురం వరకు మాలల ఐక్యత చైతన్య యాత్ర ఒంగోలుకి శనివారం చేరుకుంది. నిర్వహణ కమిటీ నాయకులు డాక్టర్ కోట్ల గంగాధర్, మల్లెల వెంకట్రావు ఎంసీఏ భవన్‌లో జరిగిన మీడియా సమావేశంలో అతిధులుగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో మాల మహాసభ వ్యవస్థాపకులు మల్లెల వెంకట్రావు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాలలను విద్య ఉద్యోగ రాజకీయ సంక్షేమ రంగాలలో అణిచివేసేందుకు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టాన్ని తీసుకు వచ్చింది. జనాభా ప్రాతిపదిక మీద వర్గీకరణ చేస్తున్నామని చెప్పి 12 శాతం ఉన్న మాలలకు 7:1/2 రిజర్వేషన్ మాత్రమే కేటాయించి నాలుగు శాతం ఉన్న మాదిగలకు ఆరున్నర శాతం రిజర్వేషన్లు ఇవ్వడం మాలల పట్ల ఉన్న వివక్షకు నిదర్శనం. మాల ఉద్యోగులకు ప్రాధాన్యత లేని పోస్టులను కేటాయిస్తూ ప్రమోషన్లలో మాదిగలకు ప్రాధాన్యమైన సీట్లను ఇవ్వడం మాల ఉద్యోగుల పై రాజకీయ వేధింపులు, ఏసీబీ దాడులు చేస్తూ వారిని భయభ్రాంతులను చేస్తున్నారు. కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ఎన్నికల్లో నెగ్గిన మాల ఎమ్మెల్యేలు, ఎంపిల పై అగ్రకుల ఎమ్మెల్యేలు, పార్టీ నాయకులు స్వారీ చేస్తూ నియోజకవర్గాలలో ఖర్చు చేయాల్సిన నిధులను దారి మళ్లిస్తున్నారు. మాల ఎమ్మెల్యేలు ఉన్న చోట్ల పార్టీ అగ్రకుల నాయకులను ఇన్చార్జిలుగా వేసి రాజ్యాంగ హక్కులను అతిక్రమిస్తున్నారు. గ్రామాలలో మాలల పై అగ్రకుల వేధింపులు పెరిగిపోయాయి. అధికార మదంతో నిరంతరం మాలల పై దాడులు చేస్తూ ఎన్నో సంవత్సరాలుగా మాలలు సాగు చేసుకుంటున్నా అసైన్మెంట్ భూములు దౌర్జన్యంగా స్వాధీనం చేసుకుంటూ దౌర్జన్యకాండ కొనసాగిస్తున్నారు. కాపాడాల్సిన పోలీస్ యంత్రాంగం నిందితులతో కొమ్మక్కై బాధితులపైనే కేసులు పెడుతున్నారు. రెవెన్యూ అధికారులు మాలల భూములను రికార్డులలో తారుమారు చేస్తున్నారు. రిజర్వేషన్ల వర్గీకరణ చట్టంలో రోస్టర్ పాయింట్లు మాదిగలకు అనుకూలంగా మార్చి మాల విద్యార్థుల నిరుద్యోగుల అవకాశాలను మాదిగ విద్యార్థులకు కట్టబెడుతున్నారు. ఇంజనీరింగ్ మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ సూపర్ స్పెషాలిటీ కోర్సులలో మాల విద్యార్థులకు అన్యాయం చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా క్రైస్తవ మత సంస్థలు చర్చిలు పై దాడులు చేస్తూ భయభ్రాంతులను చేస్తున్నారు. చర్చిలకు వెళ్లే వాళ్లకు షెడ్యూల్డ్ కులం గుర్తింపును రద్దు చేస్తామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారు ఈ పరిస్థితులలో 80 లక్షల మంది మాలలను రాజకీయాలకు అతీతంగా ఒక వేదిక మీదకు తీసుకువచ్చి మాలలకు రాజ్యాంగబద్ధంగా వచ్చే హక్కులను రక్షణలను భద్రతలను కాపాడుకునేందుకు ఆగస్టు నెలలో విజయవాడలో జరుగు మాలల సింహగర్జనకు తరలి రావాల్సిందిగా మల్లెల వెంకట్రావు పిలుపునిచ్చారు. మాలల సంక్షేమ ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ గత ఏడు సంవత్సరాలుగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలు మాల కార్పొరేషన్ కు నిధులు కేటాయించకుండా ఆ నిధులను పక్కదారి పట్టించి మాల నిరుద్యోగులను ఆర్థికంగా ఎదగకుండా మాదిగలకు మాత్రం డప్పు కళాకారులు చెప్పు కళాకారులు అని ఎస్సీ కార్పొరేషన్ నిధుల ద్వారా పెన్షన్లు అందిస్తున్నారు. రాష్ట్రంలోని రాజకీయ పార్టీలన్నీ రానున్న ఎన్నికలలో మాదిగలకే సీట్లు ఇచ్చి మాలలను సర్వనాశనం చేయాలని కుట్ర పన్నుతున్నారు. మాల పల్లెలోని ప్రాథమిక పాఠశాలలను పథకం ప్రకారం రద్దు చేస్తున్నారు జనాభా లెక్కలలో మాలల జనాభాను తగ్గించి దళిత క్రైస్తవులుగా అందరిని బీసీలలో కలిపి ఈ రాష్ట్రంలో మాదిగ జనాభా మాలల కంటే ఎక్కువ అని చెప్పే కుట్ర చేస్తున్నారు. కనుక మాల విద్యార్థులు ఉద్యోగులు రాజకీయ నాయకులు అంబేద్కర్ యువజన సంఘాలు మహిళలు చైతన్యంతో ఉండి జనాభా లెక్కలలో, ఓటరు జాబితాల సవరణలో తప్పనిసరిగా పేర్లు నమోదు చేయించాల్సిందిగా పిలుపునిచ్చారు. మాల మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ దండేలా కృష్ణ అధ్యక్షత వహించిన ఈ సమావేశంలో మాల విద్యార్థి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సుబ్బారాయుడు, మాల మహాసభ నెల్లూరు కన్వీనర్ గణేష్, మాల మహాసభ ప్రకాశం జిల్లా కన్వీనర్ వేమా బాలకోటేశ్వరరావు, నూకతోటి కార్తీక్, శానం కిషోర్, నూకతోటి వెంకటేష్, తాళ్లూరి నాగబాబు, మాల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఏర్పాటుతోనే కార్మికవర్గ పోరాటాల వెల్లువ ప్రారంభం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, మే 30)

సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఉలవపాడు ఐసిడిఎస్ ఆఫీసు వద్ద సిఐటియు జెండాను సిఐటియు మాజీ నాయకులు ప్రాథమిక వైద్య నిపుణులు ఎస్ కే కరీమ్ ఆవిష్కరించారు. సీఐటీయూ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రమేష్ పాల్గొని మాట్లాడుతూ సీఐటీయూ విశిష్టతను వివరించారు. 1970లో కలకత్తా నగరంలో ఐక్యతా, పోరాటం నినాదంతో సిఐటియు ఏర్పడిందని తెలిపారు. సిఐటియు ఏర్పడిన తర్వాత కార్మికులందరినీ ఐక్యం చేసి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా ఇప్పటికీ 14 సమ్మెలు చేసిందని తెలిపారు. కార్మికులకు అనేక హక్కులు పోరాడి సాధించామని పేర్కొన్నారు. నేడు కార్మికులకు ఉన్న హక్కులను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. అందుకే నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి కార్మిక హక్కులను హరించేందుకు పూనుకున్నారని తెలిపారు. కనీస వేతనాలు అమలు కోసం, కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజేషన్ కోసం, అసంఘటితరంగా కార్మికుల సమగ్ర చట్టం కోసం సిఐటియు కృషి చేస్తుందని తెలిపారు. సిఐటియు ఆధ్వర్యంలో తాము చేస్తున్న పోరాటాలకు కార్మిక వర్గం క్రింది స్థాయిలో కలిసి రావాలని, సంఘటితం కావాలని, తద్వారానే ఉన్న హక్కులను కాపాడుకోవడం, ప్రభుత్వం కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు కోసం, కార్మికులకు మరిన్ని రాయితీలు వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు జీవీబీ కుమార్ మాట్లాడుతూ ఉలవపాడు మండలంలో సిఐటియు ఒక శక్తిగా ఎదుగుతుందని, సిఐటియు బలపడడం ద్వారానే కార్మికుల హక్కులు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఏ సత్యనారాయణ, ఎస్‌డి జహీర్, ఎస్‌డి గౌస్ భాషా, ఏపీ ఫీల్డ్ అసిస్టెంట్ల అసోసియేషన్ మండల కార్యదర్శి రమణయ్య, వీఆర్ఏ సంఘం మండల కార్యదర్శి చిరుతోటి శ్రీను, గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం నాయకులు ఆర్ సునీత, జయమ్మ, ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దువ్వూరి జాన్, ఏలూరి నాగార్జున, జువ్విగుంట వెంకటేశ్వర్లు, దాసరి నాగమ్మ, తదితరులు పాల్గొన్నారు.





## జూన్2న సంతరావురులో పట్టదారు పాస్ పుస్తకాల పంపిణీ

(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 30)

మండలంలోని సంతరావురు సచివాలయం నందు జూన్ 2న జరిగే సమావేశంలో అర్హులైన రైతులకు రాష్ట్ర ప్రభుత్వ అధికారిక రాజముద్రతో నూతన పట్టాదారు పాసు పుస్తకాలను పంపిణీ నిర్వహిస్తున్నట్లు మండల తహశీల్దార్ జే ప్రభాకరరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ జూన్ 2వ తేదీ సోమవారం సంతరావురు రెవెన్యూ గ్రామ పరిధిలోని భూములకు రీసర్వే పూర్తయి ఈ-కేవైసీ ప్రక్రియ ద్వారా రైతుల వివరాలను ధృవీకరించిన రైతులకు పట్టదారు పాస్ పుస్తకాలు పంపిణీ నిర్వహించనున్ననట్లు తెలిపారు. గ్రామ సచివాలయంలో నిర్వహించనున్న కార్యక్రమంలో రైతులు ఉదయం 10 గంటలకు హాజరవ్వాలని కోరారు.

## మైనారిటీ సెల్ సెక్రటరీ గఫార్‌కు డాక్టరేట్ కంభం మండలం యుటిఎఫ్ అధ్యక్షులు

### ఖాసీం పీరా ఆధ్వర్యంలో సన్మానం



(షణ్ముఖ వెలుగు, కంభం, మే 30)

ఈనెల 24న డాక్టరేట్ అందుకున్న గఫార్ అలీఖాన్‌ని కంభం మండలం యుటిఎఫ్ అధ్యక్షులు ఖాసీం పీరా ఆధ్వర్యంలో బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు. మైనారిటీ సెల్ స్టేట్ సెక్రటరీ, ఎన్టీఆర్ జిల్లా కల్యాణాల కరస్పాండెంట్, ఎంజీ కాలేజీ చైర్మన్ ఎండి అబ్దుల్ గఫార్ అలీఖాన్‌కు ఇంటర్నేషనల్ తమిళ్ కల్చరల్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేశారు. గత 25 ఏళ్లుగా సమాజ సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, అన్నదాన కార్యక్రమాలు, పేద విద్యార్థులకు విద్యా సహాయం అందించడం వంటి సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. హైదరాబాద్‌లో జరిగిన ప్రత్యేక స్నాతకోత్సవ కార్యక్రమంలో గఫార్ అలీఖాన్‌కు డాక్టరేట్ ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన తనకు లభించిన ఈ గౌరవం సమాజ సేవకు మరింత ప్రేరణనిస్తుందని అన్నారు. ప్రజా సేవే తన లక్ష్యమని, భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని పేర్కొన్నారు. గఫార్ అలీఖాన్‌కు డాక్టరేట్ లభించడం పట్ల పలువురు ప్రజా ప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక గౌరవ అధ్యక్షులు డాక్టర్ సద్దాం హుస్సేన్, రిపోర్టర్ సుభాని, కూల్ డ్రింక్ షాప్ రెహమాన్, వైఎస్ఆర్సిపి ప్రచార అధ్యక్షుడు షేక్ యాసీన్, పాల్గొన్నారు.

# దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పై
# మోడీ కనుసనల్లో దేశం, జనసేన

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా పై మోడీ కనుసనల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ కమ్మల వికాసం కోసం కృషి, క్రైస్తవుడని చెప్పుకునే ప్రతి పక్ష నేత జగన్ మోహన్‌రెడ్డి ఈడి కేసులకు భయపడి యుటర్న్ తీసుకుని కాషాయం పార్టీకి అనుకూలంగా మారుమనస్సు పొందడాన్ని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర ధ్వజమెత్తారు. విజయవాడ ఇలాపురం హోటల్ సమావేశపు హాలులో శనివారం జరిగిన దళిత క్రైస్తవులకు ఎస్సీ హోదా, రాజకీయ పార్టీల పాత్ర అనే అంశం పైసమావేశం జరిగింది. ఈ సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ 1950లో ప్రెసిడెన్సియల్ ఆర్డర్ ప్రకారం క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీలను బీసీసీలుగా పరిగణిస్తున్న చట్టాన్ని రద్దు చేయాలన్నారు. సిక్కు మతం, భౌద్ద మతం తీసుకున్న ఎస్సీలు ఎస్సీ రిజర్వేషన్లకు అర్హులైనప్పుడు క్రైస్తవ మతం తీసుకున్న ఎస్సీలకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింపచేయక బీసీసీ క్రియటన్ 1 శాతం రిజర్వేషన్ వర్తింపచేయటం రాజ్యాంగ విరుద్ధం అన్నారు. అలాగే క్రైస్తవ మతం తీసుకున్న బీసీ, ఎస్టీలకు వారికి కేటగిరి రిజర్వేషన్ అమలవుతున్నప్పుడు కేవలం ఎస్సీలపై నీ మనువాద, మత కుట్ర ఎందుకన్నారు. ఎస్సీలకు పుట్టుకతో వచ్చిన కుల వివక్షపోదని, ఎస్సీ రిజర్వేషన్‌లకు అర్హులేనని తీర్పు ఇచ్చిందని అన్నారు. ఈ తీర్పు అమలు పై రంగనాథ్ మిశ్రా కమిషం కూడా క్రిస్టియన్ మతం తీసుకున్న ఎస్సీ కూడా ఎస్సీ రిజర్వేషన్ వర్తించాలని ప్రభుత్వంనకు నివేదిక ఇచ్చిందన్నారు. బిజేపీ కాషాయ కమల దళం అది అమలు చేయకుండా మరలా సుప్రీం కోర్ట్ మాజీ ప్రధాన న్యాయమూర్తి బాల కేయిహ్నాం కమిషన్ నియమించి నివేదిక ఇవ్వకుండా సమయం

### కేసులకు భయపడి క్రైస్తవ రిజర్వేషన్ పై మాట్లాడక
### మారు మనస్సు పొందిన జగన్
### దళిత క్రైస్తవుల రిజర్వేషన్‌కు రాజకీయ పోరాటం చేయాలి
### విజయవాడ సమావేశంలో దళిత నేత నీలం




పెంచుకుంటూ పోతుందన్నారు. గతంలో అసెంబ్లీలో దళిత క్రిస్టియన్‌లకు ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని తీర్మానం చేసిన చంద్రబాబు మోడీ మెప్పు కోసం మౌనం వహించాడన్నారు. దళిత క్రైస్తవుల పై డిప్యూటీ స్పీకర్ మత విద్వేషాలు కలిగించేలా దళిత క్రైస్తవులను అవమానిస్తూ ఉంటే ఆంధ్ర చేగువేరా పవన్ కళ్యాణ్ సనాతన ధర్మం అంటూ బిజెపి మతోన్మాదానికి గొడుగు పడుతున్నారన్నారు. ఈడి కేసుకు భయపడి క్రైస్తవుడనని ఓట్లు వేయించుకున్న జగన్ పరలోక ప్రార్ధన వదిలి మారు మనస్సు పొంది అమిత్ షాకి భజన చేస్తున్నాడాన్నాడు. కావున దళిత క్రైస్తవులు ఎస్సీ హెూదాకి రాజకీయ పోరాటం చేయాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్ర పిలుపునిచ్చారు.

ఏపీ ఎమ్మార్పీఎస్ పెరిపోగు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో లిబరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుమార్, మాజీ ఎంపి హర్ష కుమార్, డిబిఎఫ్ జాతీయ అధ్యక్షులు కొరివి వినయ్‌కుమార్, కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆంద్ర మాల్యాద్రి, కరివాడి సుబ్బారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## ఏపీజీబీ బ్యాంకు మేనేజర్ పోతురాజుకు ఘన వీడ్కోలు

### బ్యాంకు అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం







(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, మే 30)

చిన్నగంజాం దేవరకొండ పోతురాజు తన 37 సంవత్సరాల ఉద్యోగ జీవితంలో అంకితభావం, క్రమశిక్షణ, నిబద్ధతతో విధులు నిర్వహించి అందరికీ ఆదర్శంగా నిలిచారని, బ్యాంకు అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమైనవని ఒంగోలు జిల్లా అర్‌ఎమ్ సయ్యద్ యూసఫ్ ఆలీ అన్నారు. శనివారం చిన్నగంజాం అంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు బిఎంగా విధులు నిర్వహించి పదవీ విరమణ పొందిన దేవరకొండ పోతురాజును బ్యాంకు బిఎం మధుసూదనరావు ఆధ్వర్యంలో సిబ్బంది, పుర ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఎం మధుసూదనరావు మాట్లాడుతూ పోతురాజు నిజాయితీ, సమయ పాలనతో పనిచేసి అందరి మన్ననలు పొందారని, తమ సేవల ద్వారా బ్యాంకులో మంచి విలువలను నెలకొల్పారని వారి అనుభవం, మార్గదర్శకత్వం మనందరికీ ఆదర్శంగా, స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందన్నారు. అనంతరం పుర ప్రముఖులు మాట్లాడుతూ పదవీ విరమణ అనేది ఉద్యోగ జీవితానికి ముగింపు మాత్రమే, కానీ ఆయన సంపాదించిన గౌరవం, అనుభవం, సత్సంబంధాలకు ముగింపు కాదన్నారు. భవిష్యత్‌లో ఆరోగ్యం, ఆనందం, కుటుంబ సభ్యుల ప్రేమాభిమానాలతో సుఖసంతోషాలతో కూడిన జీవితం గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. అనంతరం పలువురు అయనకు పూలమాలలతో శాలువలతో ఘణ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో అర్‌ఎమ్ సయ్యద్ యూసఫ్ ఆలీ, బిఎం కె మధుసుదనరావు, సిబ్బంది బి జాషువా, ఎన్ శిరీష, షేక్ జానీ బేగం, పి నాగ పణి దాస్, ఎం మురళీమోహన్ సింగ్, జి అనిల్ కుమార్, ఉప్పుగుండూరు బ్యాంకు సిబ్బంది కె శ్రీనివాసరావు, కె వెంకటసాయి, వివిఎన్ జగదీష్, పేరాల బ్యాంకు మేనేజర్ మోహన్‌రెడ్డి, ఆఫీసర్ యూనియన్ రీజనల్ సెక్రటరీ సి రాజేంద్రప్రసాద్, పమిడిపాడు బ్రాంచ్ ఆఫీసర్ శ్రీనివాసరావు, మండల ప్రముఖులు, ఖాతాదారులు పాల్గొన్నారు.

## తర్లుపాడులో క్యాన్సర్ అవగాహన సదస్సు

(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, మే 31)




తర్లుపాడు ప్రభుత్వ ఆసుపత్రిలో శనివారం హెచ్‌సిజీ యంఎన్‌అర్ క్యాన్సర్ హాస్పిటల్ కి చెందిన ప్రముఖ క్యాన్సర్ సెంటర్ ఆధ్వర్యంలో క్యాన్సర్ అవగాహన సదస్సు, ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ క్యాన్సర్ నిపుణులు డాక్టర్ తేజశ్రీక్యాన్సర్‌కు సంబంధించిన వ్యాధులపై అవగాహన కల్పించి, రోగులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. క్యాన్సర్ చికిత్సకు సంబంధించి ఆరోగ్యశ్రీ, ఈహెచ్‌ఎస్, ఏపీ పోలీస్ హెల్త్ ఇన్సూరెన్స్ తదితర పథకాల ద్వారా సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ముందస్తు నిర్ధారణతో క్యాన్సర్‌ను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని సూచించారు. కార్యక్రమంలో తర్లుపాడు ప్రభుత్వ వైద్యశాల హెల్త్ ఆఫీసర్ మంత్రు నాయక్‌తో పాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## చీరాలలో ముమ్మరంగా 'ఆపరేషన్ క్లీన్ స్వీప్'







(షణ్ముఖ వెలుగు, చీరాల, మే 30)

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర – స్వచ్ఛాంధ్ర' మహాయజ్ఞంలో భాగంగా నిర్వహిస్తున్న 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం చీరాల పట్టణంలో ముమ్మరంగా కొనసాగుతోంది. బాపట్ల జిల్లాలో మే 22 నుంచి జూన్ 20 వరకు నాలుగు వారాల పాటు నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శుభ్రత డ్రైవ్‌లో భాగంగా శనివారం చీరాల మున్సిపాలిటీ 31వ వార్డులో విస్తృత స్థాయిలో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టారు. చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జోసెఫ్ డేనియల్, మున్సిపల్ సిబ్బంది, ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు కృషి చేశారు. వీధులు, కాలువలు, ఖాళీ ప్రదేశాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించి ప్రత్యేక పారిశుధ్య చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 'ఆపరేషన్ క్లీన్ స్వీప్' కార్యక్రమం ద్వారా చీరాల మున్సిపాలిటీని మరింత స్వచ్ఛంగా, పరిశుభ్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రత్యేక కార్యక్రమం ప్రారంభానికి ముందుగానే గత రెండేళ్లుగా చీరాల నియోజకవర్గంలో ప్రతిరోజూ సానిటేషన్ డ్రైవ్‌లు నిర్వహిస్తూ పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛాంధ్ర లక్ష్య సాధనలో ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మహిళా సంఘాలు, ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పరిశుభ్రమైన పరిసరాలే ప్రజారోగ్యానికి బలమైన పునాదిగా నిలుస్తాయని అన్నారు.

## కేసీపీ జీఎం వెంకటరమణను ఘనంగా సత్కరించిన యాగంటి

### సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి
### నాణ్యమైన సిమెంటు అందించిన ఘనత కేసీపీది
### కేసీపీ జీఎం వెంకటరమణకు ఉత్తమ యాజమాన్య పురస్కారం
### హర్షం వ్యఅందుకోవడంపై యాగంటి హర్షం వ్యక్తం
### అవార్డు రావడానికి ప్రధాన కారణం జీఎం వెంకటరమణ కృషి

(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, మే 30)



భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన తొలి రోజుల్లోనే సుమారు 65 సంవత్సరాల క్రితమే పారిశ్రామికంగా వెనుకబడ్డ మాచర్ల ప్రాంతంలో వెలగపూడి రామకృష్ణ కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీని స్థాపించి ఎంతో మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించారని యాగంటి తెలిపారు. అలాగే చదువు లేని వారికి కూడా ఫ్యాక్టరీలో ఉపాధి అవకాశాలు కల్పించారన్నారు. అయితే ఈ నెల 20వ తేదీన కేసీపీ యాజమాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉత్తమ యాజమాన్య అవార్డు రావడం పై యాగంటి హర్షం వ్యక్తం చేశారు. ఈ అవార్డును కేసీపీ జీఎం వెంకటరమణ ఏపీ కార్మిక శాఖ మంత్రి సుభాష్ చేతుల మీదుగా అందుకోవడం అభినందనీయమని యాగంటి అన్నారు. కాగా సంస్థ ప్రారంభించినప్పటి నుంచి కూడా నాణ్యమైన సిమెంట్ను ఉత్పత్తి చేస్తూ ప్రజల అభిమానాన్ని, నమ్మకాన్ని చూరగొన్న ఏకైక సంస్థ కేసీపీ అని యాగంటి పేర్కొన్నారు.

ఫ్యాక్టరీలో పనిచేసే కార్మికుల, ఉద్యోగస్తుల సంక్షేమం వారి భద్రత ఫ్యాక్టరీ పరిసరాలు, పరిశుభ్రత, కాలనీలో ఉద్యోగస్తులకు పలు సౌకర్యాలు కల్పించిన ఘనత కేసీపీ సిమెంట్ ఫ్యాక్టరీకే దక్కుతుందన్నారు. అలాగే కేసీపీ సీఎస్ఆర్ ఫండ్ ద్వారా మాచర్ల మరియు పరిసర గ్రామాలకు అభివృద్ధిలో నిధులు కేటాయించిన ఘనత కేసీపీదేనన్నారు. ఇటీవల కేసీపీ ఉద్యోగస్తులు 70 మందికి మాచర్ల పట్టణంలో ఒక్కొక్క ఉద్యోగస్తునికి రూ.25 లక్షల విలువగల ఇండ్ల స్థలాలను కేటాయించిన ఘనత కేసీపీకే దక్కిందన్నారు. కేసీపీ యాజమాన్యం వారు సంస్థలో పనిచేసే ఉద్యోగస్తులను సొంత బిడ్డల్లా చూసుకొని వారి సంక్షేమానికి, భద్రతకు పెద్దపీట వేశారన్నారు. అలాగే ఫ్యాక్టరీలో పనిచేసే ఉద్యోగస్తులు కూడా అంకితభావంతో పనిచేసి ఫ్యాక్టరీ అభివృద్ధిలో వారు కీలకపాత్ర పోషించారన్నారు. అలాగే ఈ సంస్థ యొక్క కార్మిక నాయకులు, అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, జనరల్ సెక్రటరీ లక్ష్మీనారాయణ యాజమాన్యానికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించి ఫ్యాక్టరీ అభివృద్ధిలో వారి వంతు పాత్ర పోషించారన్నారు. అలాగే రాబోయే రోజుల్లో ఇలాంటి అవార్డులు రివార్డులు మరెన్నో తీసుకోవాలని మాచర్ల పరిసర ప్రాంతా అభివృద్ధిలో కూడా కెసిపి యాజమాన్యం వారు ప్రత్యేక చొరవ చూపాలని యాగంటి కోరారు. ముఖ్యంగా కేసీపీ యాజమాన్యం వారు వారి సొంత నిధులతో మాచర్ల ప్రాంత అభివృద్ధికి మరింతగా కృషి చేయాలని యాగంటి కోరారు. ఈ నేపథ్యంలో యాగంటి మల్లిఖార్జునరావు శనివారం కేసీపీ ఫ్యాక్టరీ జీఎం వెంకటరమణను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. సత్కరించిన వారిలో యాగంటితో పాటు హెచ్‌ఆర్ ఉదయ్ కుమార్, టీడీపీ నాయకులు వంగవరపు కోటేశ్వరరావు, తిక్క కొండలు, ప్రసాద్‌రావు, గాజుల గణేష్, తదితరులు ఉన్నారు.

## ఎఫ్ఎల్ఎన్ 3.0 శిక్షణా కార్యక్రమాన్ని సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారిణి సివి రేణుక

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

ప్రకాశం జిల్లాలో ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్ 3.0) శిక్షణా కార్యక్రమం రామచంద్ర మిషన్‌లో నిర్వహించబడుతోంది. ఈ శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అధికారిణి సివి రేణుక సందర్శించి, శిక్షణలో పాల్గొంటున్న డీఆర్పీలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థుల్లో ప్రాథమిక భాషా, గణిత నైపుణ్యాలను పెంపొందించడం ద్వారా ప్రకాశం జిల్లాను విద్యారంగంలో అగ్రస్థానంలో నిలిపేందుకు ఉపాధ్యాయులు, డీఆర్పీలు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల విశ్వాసం పెరిగి ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరుగుతోందని తెలిపారు. జూన్ 12న పాఠశాలలు పునఃప్రారంభమయ్యే నాటికి అన్ని పాఠశాలలను పరిశుభ్రంగా, ఆకర్షణీయంగా తీర్చిదిద్ది విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. పాఠశాల యాజమాన్య కమిటీలు, తల్లిదండ్రులతో ముందస్తు సమావేశాలు నిర్వహించి విద్యార్థుల హాజరు పెంపునకు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు తమ సెలవులను అవసరమైన మేరకే వినియోగించుకుని విద్యార్థుల అభ్యాస ఫలితాల మెరుగుదలకు కృషి చేయాలని, కాంపిటెన్సీ బేస్డ్ ఎడ్యుకేషన్‌ను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. ప్రభుత్వం విద్యార్థులకు నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు, యూనిఫారాలు, షూస్, బెల్టులు, సాక్సులు తదితర సామగ్రిని కిట్ రూపంలో అందజేస్తోందని, అలాగే "తల్లికి వందనం" పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ప్రయోజనం చేకూరుతుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఈ విద్యా సంవత్సరంలో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రవేశాలు నమోదవుతున్నాయని పేర్కొంటూ, శిక్షణలో నేర్చుకున్న అంశాలను ప్రతి డీఆర్పీ పాఠశాల స్థాయికి తీసుకెళ్లి ప్రతి విద్యార్థికి చేరేలా కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఏఎంఓ నాగేంద్ర నాయక్, జిల్లా ఎంఐఎస్ కోఆర్డినేటర్ మసనం జాలరత్నం, శిక్షణ పరిశీలకులు సౌజన్య, కేఆర్పీలు అగ్రిబోయిన రాంబాబు, అంబటి బ్రహ్మయ్య, సంజీవరావు, రాజేష్, వీరభద్రం, పావని, ప్రథం కోఆర్డినేటర్స్ సుబ్బారావు, రవిచంద్ర, దీక్ష కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు. వివిధ మండలాలకు చెందిన డీఆర్పీలు హాజరై శిక్షణా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అధిక జ్యేష్ఠ మాసం ప్రత్యేక పూజలు



(షణ్ముఖ వెలుగు, గోపవరం, మే 30) కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గం గోపవరం మండలం వల్లేరవారిపల్లె గ్రామంలోని స్వయంభూ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో అధిక జ్యేష్ఠ మాసం రెండో శనివారం సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. వేకువజామునే స్వామివారికి అభిషేకం, రాహుకాల హోమం, ప్రత్యేక అర్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివారు, అమ్మవారిని అరటిపండ్లు, వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకోవడం ద్వారా దీర్ఘకాలిక చీడపీడలు, నవగ్రహ దోషాలు, ఏలినాటి శని ప్రభావం తొలగిపోతున్నాయని భక్తులు విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముఖ జబర్దస్త్ కళాకారులు పృథ్వీరాజ్, ఋషి కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. పృథ్వీరాజ్ మాట్లాడుతూ, చాలా కాలంగా స్వామివారిని దర్శించుకోవాలనే కోరిక ఉండేదని, ఇప్పుడు ఆ అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు. కుటుంబ సమేతంగా స్వామి దర్శనం చేసుకోవడం తమ అదృష్టమని పేర్కొన్నారు. తదుపరి భక్తులకు తీర్థప్రసాదాలు, స్వామివారి తాంబూలాలు పంపిణీ చేసి అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నప్రసాద కైంకర్యాన్ని వల్లేరవారిపల్లె గ్రామానికి చెందిన గుర్రంపాటి వెంకట్‌రెడ్డి, లక్ష్మీదేవి దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేల్ తొలి మాజీ మున్సిపల్ చైర్మన్ మున్నెయ్య కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ భరోసా

### రూ.5 లక్షల బీమా చెక్కులు అందజేసిన చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు



(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 30)

వినుకొండ మండలం పిట్టంబండ గ్రామానికి చెందిన జిర్రా తిరుపాల్ కుటుంబ సభ్యులకు తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ ప్రమాద బీమా కింద ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చెక్కును ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, క్షేత్రస్థాయిలో పార్టీ కోసం అహర్నిశలు శ్రమించే కార్యకర్తల సంక్షేమానికి, వారి కుటుంబాల భద్రతకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. పార్టీ సభ్యత్వం తీసుకున్న ప్రతి కార్యకర్తను తమ కుటుంబ సభ్యుడిగా భావిస్తామని, ఇలాంటి కష్టసమయాల్లో వారిని ఆదుకోవడమే కాకుండా భవిష్యత్తులోనూ అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అన్న నందమూరి తారక రామారావు గారి ఆశయ సాధన దిశగా పేద, మధ్యతరగతి, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతికి, ప్రతి కార్యకర్త సంక్షేమానికి పెద్దపీట వేసినప్పుడే పార్టీ ఆశయం నెరవేరుతుందని ఆయన పేర్కొన్నారు. కార్యకర్తలకు ధీమా కల్పించేలా ప్రమాద బీమా పథకాన్ని ప్రవేశపెట్టి, నిరంతరం వారి భద్రత గురించి ఆలోచించే ఘనత పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్‌కే దక్కుతుందని కొనియాడారు ఈ మొత్తాన్ని బాధిత కుటుంబాలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నిలదొక్కుకోవాలని, కష్ట కాలంలో ధైర్యంగా ఉండాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జున రావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అవినీతి తిమింగలం బొల్లా బ్రహ్మనాయుడు
# ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు









(షణ్ముఖ వెలుగు, వినుకొండ, మే 30)

పట్టణంలోని ప్రధాన తాగునీటి నిల్వ కేంద్రమైన సింగరచెరువును సందర్శించారు. పట్టణ ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా సాగర్ జలాలతో ఈ చెరువును వెంటనే నింపాలని ఆయన అధికారులను ఆదేశించారు. అనంతరం వినుకొండ పట్టణం శివారు చెక్ వాగు వద్ద నిర్మాణంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్ యూనిట్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

బొల్లా బ్రహ్మనాయుడు ఒక అవినీతి తిమింగలమని, జోసెఫ్ ఫీల్డ్ అనే దళితుని భూములను కూడా వినుకొండలో కబ్జా చేశారని మండిపడ్డారు. ఈ రాష్ట్రంలో అవినీతి దాలక పక్క రాష్ట్రాల్లో ప్రభుత్వ భూములను కాజేసేందుకు తప్పుడు జీవోలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడటం సిగ్గు చేటని విమర్శించారు. తెలంగాణలో రూ. 1500 కోట్ల విలువైన భూములను కేవలం రూ. 35 కోట్లకు దోచుకోవాలని ప్రయత్నించడం వినుకొండ ప్రాంతానికి బాధాకరమన్నారు. "ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా" అన్నట్లు జగన్ అవినీతి చేస్తుంటే, వైసీపీ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు కూడా అవినీతి, భూ కబ్జాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. జగన్ రాష్ట్రాన్ని దోచుకొని, రూ. 10 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక కష్టాల్లోకి నెట్టేశారని విమర్శించారు. వినుకొండలో పేద ప్రజలకు ఇళ్ల స్థలాల పేరుతో బొల్లా బ్రహ్మనాయుడు తన సొంత భూములను ప్రభుత్వానికి విక్రయించి రూ. 18 కోట్లు సంపాదించారని ఘాటుగా స్పందించారు. పేదలకు నివాసయోగ్యం కాని, నిరుపయోగమైన భూములు ఇచ్చి పేద, బడుగు, బలహీన వర్గాలకు బొల్లా అన్యాయం చేశారని దుయ్యబట్టారు. ఇలాంటి వాళ్ళు రాజకీయాల్లో ఉండే అవకాశం లేదని, రాజకీయాల నుంచి తక్షణమే బొల్లాను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. కూటమి ప్రభుత్వ హయాంలో సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని జీవీ ఆంజనేయులు తెలిపారు. స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా వినుకొండలో రూ. 18.47 కోట్లతో రెండు న్యూ ప్లాంట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. భవిష్యత్ అవసరాల దృష్ట్యా మురుగునీటి శుద్ధి ఎంతో దోహదపడుతుందన్నారు. గత వైసీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వలన టిడ్కో ఇళ్ళు, న్యూ యూనిట్లు, ఇతర పథకాలు పట్టించుకోలేదని, దీంతో కేంద్రం నుండి రావలసిన 80 శాతం నిధులు వెనక్కిపోగా, కేటాయించవలసిన 20 శాతం నిధులు కూడా వైసీపీ ప్రభుత్వం కేంద్ర నిధులను సద్వినియోగం చేసుకోలేక చేతులెత్తేసిందని ధ్వజమెత్తారు. వినుకొండ పట్టణంలోని కారంపూడి ంోడ్డులో నూతనంగా రూ. 2 కోట్ల వ్యయంతో అమృత్ పథకం కింద వెట్ అండ్ డ్రై యూనిట్‌ను తెస్తున్నామన్నారు. వినుకొండ పట్టణంలో రూ. 240 కోట్ల రూపాయల నిధులతో అమృత్ 2.0 పనులు శరవేగంగా జరుగుతున్నాయని, రెండేళ్ళలో పనులు పూర్తి చేసి ప్రతి రోజూ ప్రజలకు తాగునీటిని అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. రాష్ట్రంలో అమరావతి నిర్మాణం, పోలవరం నిర్మాణం వేగంగా చేపట్టడమే కాకుండా వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టించిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. సూపర్ సిక్స్ పథకాలతో పాటు అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్న కూటమి ప్రభుత్వం మరోసారి అధికారంలోకి రావాలని, వైసీపీ ఎప్పటికీ అధికారంలోకి రాకుండా ప్రజలు జాగ్రత్తపడాలని జీవీ ఆంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మల్లికార్జునరావు, కూటమి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసిపి అబద్ధపు ప్రచారం

## వైఎస్ఆర్సిపి నాయకుల పై మండిపడ్డ అల్లూరు గ్రామ రైతులు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, మే 30)

స్థానిక ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు ఆధ్వర్యంలో 65 లక్షల రూపాయలు నిధులతో అల్లూరు చెరువు అభివృద్ధికి కృషి చేస్తుంటే ఇటీవల అక్కడికి వచ్చిన వైసీపీ నాయకులు రైతులను రెచ్చగొట్టేలా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని గ్రామ రైతు శ్రీనివాసరెడ్డి అన్నారు. దీనిని ఖండిస్తూ రైతులు శనివారం ఉదయం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపట్నం మండలం అల్లూరుకు చెందిన చెరువు సుమారు 1800 ఎకరాలు ఉంటుందన్నారు.

చెరువును 2014-19లో అభివృద్ధి చేశారని ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల వద్ద నుంచి 300 రూపాయలు వసూలు చేసి, ఒక్క పని పూర్తి చేయలేదు చేయలేదని, 10 నుండి 15 అడుగుల వరకు కుంట తీసి పొలాల్లో నీళ్లు నిలిచే విధంగా మట్టిని తొవ్వుకున్నారని ఎమ్మెల్యే నిధులు కూడా కేటాయించలేదన్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నీటి సంఘాలు ఏర్పాటు చేసి నీటి సంఘాల ద్వారా ప్రభుత్వం ఇచ్చిన జీఓ ప్రకారం చెరువును అడుగు నుంచి రెండు అడుగులు మట్టి తోలుకునేందుకు అవకాశం కల్పించారని, దాని ప్రకారం మట్టి తోలుకుంటుంటే దానిని వైసీపీ నాయకులు రైతులను రెచ్చగొట్టి కావాలని టీడీపీపై బురద చల్లుతున్నారన్నారు.

రైతుల దగ్గర ఒక్క రూపాయి వసూలు చేయకుండా ప్రభుత్వం నుండి నిధులు తెప్పించి చెరువులో రైతులు వెళ్లేందుకు రోడ్డును, చుట్టూ కట్ట, చెరువు లోపల తూములు ఏర్పాటుకు నిధులు కేటాయించారని, అలాగే వర్షం నీరు చెరువు నుంచి బయటకు వెళ్లకుండా ఉండేందుకు పది లక్షల రూపాయలతో రివీట్ ను ఏర్పాటు చేశారన్నారు. ఇంత అభివృద్ధి చేస్తున్న అల్లూరు గ్రామ తెలుగుదేశం పార్టీపై వైసీపీ నాయకులు చేస్తున్న అబద్ధ ప్రచారాన్ని ప్రజలు నమ్మవద్దని, చెరువు అభివృద్ధికి సహకరించాలే తప్ప ఇలాంటి మాటలు మానుకోవాలని హితవు పలికారు. రైతులు దగ్గుబాటి రామారావు, నాంచారయ్య, హరిబాబు, పార్టీ నాయకులు గేనం సుబ్బారావు, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత

**పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత**

**గ్రామాల అభివృద్ధి పై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ**

**మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి**





(షణ్ముఖ వెలుగు, కొండపి, మే 30)

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపుకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ నిధుల ద్వారా అందించిన స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర రిక్షాలు, చెత్త సేకరణ డబ్బాలు కొండపి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శనివారం మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ స్వామి మాట్లాడుతూ గ్రామాల్లో నూరు శాతం చెత్త సేకరణ జరగాలన్నారు. గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రతకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. పరిసరాల పరిశుభ్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉంటాం. ప్లాస్టిక్ రహిత స్వర్ణాంధ్రప్రదేశ్ లో ప్రజలంతా భాగస్వామ్యం కావాలి. చెత్తపై పన్ను వేసి జగన్ ప్రజలను వేధిస్తే సీఎం చంద్రబాబు చెత్త నుంచి సంపద సృష్టిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కూటమి 20 నెలల పాలలలోనే గ్రామాల్లో పెద్ద ఎత్తున అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. గ్రామాల అభివృద్ధిపై సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ పెట్టారని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com